ప్రజా **రిపబ్లిక్**
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No:/2023/87888

**పాత్రికేయులు కావలెను**

తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న
ప్రజా రిపబ్లిక్
తెలుగు దినపత్రికలో తెలుగు రాష్ట్రాలలో బ్యూరోలు ,
జిల్లా స్టాపర్లు, నియోజకవర్గ మరియు మండల స్థాయి
పాత్రికేయులు కావలెను.

ఆసక్తి గలవారు సంప్రదించండి
9948814188 9985876888

Published From Nandyal : Cerculated in Nandyal,Kurnool,Kadapa,tirupathi,Prakasam, Krishna,Guntur,Nellore and All Distircts

సంపుటి - 02 సంచిక -297 | పేజీలు - 8 వెల - 03/- | బుధవారం 11 ఫిబ్రవరి 2026

# అమరావతి పై చట్టం చేయండి

## అమిత్‌షాతో సీఎం చంద్రబాబు

**వ్యవసాయ రంగానికి ఊతం ఇవ్వండి**
**కమ్యూనిటీ ఫార్మింగ్‌కు నిధులు విడుదల చేయాలి**
**కేంద్రమంత్రి శివరాజ్ సింగ్‌కు సీఎం చంద్రబాబు వినతి**





న్యూఢిల్లీ,/అమరావతి, **ఫిబ్రవరి 10 - (రిపబ్లిక్ న్యూస్ ) -**
కేంద్ర హోంమంత్రి అమిత్‌షా తో ఏపీ సీఎం చంద్రబాబు భేటీ అయ్యారు. రాజధాని అమరావతికి చట్టబద్ధత వ్యవహారంపై ఆయనతో చర్చించినట్లు సమాచారం. ఇప్పటికే పార్లమెంట్‌లో బిల్లు పెట్టాబడ్జెబ్జడెట్ రెండో దశ సమావేశాల్లో బిల్లు పెట్టాలని అమిత్‌షాను సీఎం కోరినట్లు సమాచారం. దీంతో పాటు రాష్ట్రానికి చెందిన మరికొన్ని మిగతా 2లో...

# లోక్ సభ స్పీకర్ ఓంబిర్లాపై అవిశ్వాస తీర్మానం

**ఓం బిర్లాపై లోక్ సభ సెక్రటరీ జనరల్‌కు నోటీసు**
**రాజ్యాంగంలోని ఆర్టికల్ 94-సీ ప్రకారం ఈ నోటీసు ఇచ్చినట్లు వెల్లడి**
**ప్రతిపక్ష ఎంపీలను స్పీకర్ పదేపదే అడ్డుకున్నారని ఆరోపణ**



న్యూఢిల్లీ, **ఫిబ్రవరి 10 - (రిపబ్లిక్ న్యూస్ ) -**
లోక్ సభ స్పీకర్ ఓం బిర్లాపై ప్రతిపక్ష కాంగ్రెస్ పార్టీ అవిశ్వాస తీర్మానం నోటీసు ఇచ్చింది. ఓం బిర్లాను స్పీకర్ పదవి నుంచి తొలగించేలా తీర్మానం ప్రవేశపెట్టేందుకు లోక్ సభ సెక్రటరీ జనరల్‌కు ఈ నోటీసు ఇచ్చింది.రాష్ట్రపతికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై చర్చలో మాట్లాడేందుకు విపక్ష నేత రాహుల్ గాంధీకి అవకాశం ఇవ్వకపోవడం, ఎనిమిది మంది సభ్యులపై సస్పెన్షన్ వేటు వేయడం, కాంగ్రెస్ మహిళా ఎంపీలపై నిరాధార మిగతా 2లో...

## తిరుమల కల్తీ లడ్డూ కేసులో
# రంగంలోకి ఈడీ

**రూ. 234 కోట్ల హవాలా..**
**సిట్ నివేదికతో రంగంలోకి దిగిన ఈడీ**
**మనీలాండరింగ్ నిరోధక చట్టం కింద**
**అధికారికంగా విచారణ ప్రారంభం**




# జీఎస్‌డీపీపై తప్పుడు లెక్కలు

**భ్రమ కల్పించేందుకే ఈ అబద్ధపు ప్రచారం: జగన్**
**11.75 శాతం వృద్ధి అంటూ ప్రభుత్వం గొప్పలు చెప్పుకుంటోందని విమర్శ**
**'కాగ్' లెక్కల ప్రకారం రాష్ట్ర పన్నుల రాబడి వృద్ధి కేవలం 1.97 శాతం మాత్రమేనని వెల్లడి**
**అప్పులు, అవినీతి, కక్ష సాధింపుల్లోనే ఏపీ ప్రథమ స్థానంలో ఉందని తీవ్ర విమర్శ**

అమరావతి, **ఫిబ్రవరి 10 - (రిపబ్లిక్ న్యూస్ ) -**
వైసీపీ అధినేత జగన్ కూటమి ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి ఆందోళనకరంగా ఉన్నప్పటికీ, ప్రభుత్వం మాత్రం తప్పుడు జీఎస్‌డీపీ (స్థూల రాష్ట్ర దేశీయోత్పత్తి) గణాంకాలతో ప్రజలను మోసం చేస్తోందని ఆరోపించారు. మిగతా 2లో...



# శ్రీశైలంలో ఉద్రిక్తత

**శివ స్వాములపై పోలీసుల లాఠీ లాఠీ ఛార్జ్**
**స్పర్శ దర్శనంపై తీవ్ర గందరగోళం**
**రద్దీతో గంటల తరబడి నిరీక్షించిన శివస్వాములు**
**సహనం కోల్పోయి బారికేడ్లు, కంచెలు ధ్వంసం**
**పరిస్థితిని అదుపులోకి తెచ్చేందుకు పోలీసుల రంగప్రవేశం**



## తెలంగాణలో నేడు
# మున్సిపల్ ఎన్నికలు

**116 మున్సిపాలిటీలు, 7 కార్పొరేషన్లలో పోలింగ్**
**భారీగా ఏర్పాట్లు చేసిన రాష్ట్ర ఎన్నికల సంఘం**
**అవాంఛనీయ ఘటనలు జరక్కుండా పోలీసుల భద్రత**
**మక్తల్ ఆరోవార్డు బిజెపి అభ్యర్థి ఆత్మహత్యతో ఎన్నిక వాయిదా**

హైదరాబాద్, **ఫిబ్రవరి 10 - (రిపబ్లిక్ న్యూస్ ) -**
తెలంగాణ రాష్ట్రంలో బుధవారం మున్సిపల్ ఎన్నికలు జరుగ నున్నాయి. ఈ మేరకు రాష్ట్ర ఎన్నికల సంఘం అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది. అయితే...నారాయణపేట్ జిల్లా మక్తల్ మున్సిపాలిటీలో ఆరోవార్డు ఎన్నికను రాష్ట్ర ఎన్నికల సంఘం వాయిదా వేసింది. బీజేపీ అభ్యర్థి ఎరుకలి మహదేవ్ ఆత్మహత్యతో ఎన్నికను రద్దు చేస్తున్నట్టు తెలిపింది. ఎన్నికలకు ఒక్క రోజు ముందే అభ్యర్థి ఆత్మహత్య చేసుకోవడం కలకలం రేపుతోంది. ఘటనా స్థలానికి వచ్చిన పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఇకపోతే ఎన్నికల సిబ్బంది తమ సరంజామాతో తమకు కేటాయించిన బూతలకు చేరుకున్నారు. 2లో...



## నేటినుంచి ఎపి బడ్జెట్
# సమావేశాలు

**అధికారులతో స్పీకర్ అయ్యన్న సమీక్ష**
**14 బడ్జెట్ ప్రవేశ పెట్టనున్న ఆర్థికమంత్రి**




అమరావతి, **ఫిబ్రవరి 10 - (రిపబ్లిక్ న్యూస్ ) -**
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు ఫిబ్రవరి 11న బుధవారం ఉదయం 10 గంటలకు ప్రారంభం కానున్నాయి. ఉదయం 10: 30కి ఉభయ సభలను ఉద్దేశించి గవర్నర్ నజీర్ ప్రసంగించనున్నారు. సుమారు గంటసేపు స్పీచ్ ఉండే అవకాశం ఉంది. తరవాత 11: 30 గంటలకి బీఏసీ సమావేశం జరగనుంది. అసెంబ్లీ సమావేశాల నిర్వహణకు సంబంధించి ప్రధానంగా చర్చిస్తారు. 20 రోజుల పాటు అసెంబ్లీ సమావేశాలు జరిగే అవకాశం ఉంది. మిగతా 2లో...



## విశాఖ మెట్రో రైలు ప్రాజెక్టుకు
# పచ్చజెండా

**విశాఖపట్నం మెట్రో రైల్ ప్రాజెక్టుకు కేంద్ర ప్రభుత్వం ఆమోదం**
**సీఎం చంద్రబాబుతో భేటీలో స్పష్టం చేసిన కేంద్ర మంత్రి మనోహర్ లాల్ ఖట్టర్**
**పెరుగుతున్న ట్రాఫిక్, భవిష్యత్ అవసరాల దృష్ట్యా ప్రభుత్వ ప్రతిపాదన**

న్యూఢిల్లీ, **ఫిబ్రవరి 10 - (రిపబ్లిక్ న్యూస్ ) -**
ఆంధ్రప్రదేశ్‌కు కేంద్ర ప్రభుత్వం నుంచి భారీ శుభవార్త అందింది. రాష్ట్ర ప్రభుత్వం ఎంతోకాలంగా ఎదురుచూస్తున్న విశాఖపట్నం మెట్రో రైల్ ప్రాజెక్టుకు కేంద్రం సూత్రప్రాయంగా అంగీకారం తెలిపింది. ఢిల్లీ పర్యటనకు వెళ్లిన సీఎం చంద్రబాబుకు మిగతా 2లో...



# లోక్ సభ స్పీకర్ ఓంబిర్లాపై అవిశ్వాస తీర్మానం

**(మొదటి పేజీ తరువాయి)**

ఆరోపణలు చేసినప్పటికీ బీజేపీ ఎంపీ నిశికాంత్ దుబేపై చర్యలు చేపట్టకపోవడం వంటి కారణాలతో విపక్షాలు అవిశ్వాస డిమాండ్‌ను తెరపైకి తెచ్చాయి.అవిశ్వాస తీర్మానం కోసం నోటీసు ఇచ్చిన అనంతరం కాంగ్రెస్ నేత గౌరవ్ గొగొయ్ మాట్లాడుతూ, రాజ్యాంగంలోని ఆర్టికల్ 94-సీ ప్రకారం ఈ నోటీసు ఇచ్చినట్లు తెలిపారు. దీనిపై కాంగ్రెస్, సమాజ్ వాది పార్టీ, డీఎంకేతో సహా పలు పార్టీలకు చెందిన 120 మంది ఎంపీలు సంతకాలు చేశారని అన్నారు. ప్రతిపక్ష ఎంపీలు ప్రజాప్రయోజన అంశాలు లేవనెత్తకుండా స్పీకర్ పదేపదే అడ్డుకోవడం తమను తీవ్రంగా బాధించిందని అన్నారు.పలు సందర్భాలలో విపక్ష నేతలను మాట్లాడటానికి అనుమతించడం లేదని అన్నారు. అది వారి ప్రాథమిక హక్కు అని గుర్తు చేశారు. ఎనిమిది మంది విపక్ష ఎంపీలను సస్పెండ్ చేశారని ఆరోపించారు. విపక్ష ఎంపీలు రాజ్యాంగపరమైన హక్కులను వినియోగించుకున్నందుకు శిక్షకు గురయ్యారని అన్నారు.

# తిరుమల కల్తీ లడ్డూ కేసులో రంగంలోకి ఈడీ

## రూ. 234 కోట్ల హవాలా.. సిట్ నివేదికతో రంగంలోకి దిగిన ఈడీ

**మనీలాండరింగ్ నిరోధక చట్టం కింద అధికారికంగా విచారణ ప్రారంభం**

తిరుమల లడ్డూ తయారీలో కల్తీ నెయ్యి అంశం తెలుగు రాష్ట్రాల్లోనే కాకుండా దేశ వ్యాప్తంగా కలకలం రేపుతోంది. లడ్డూ వ్యవహారంలో జరిగిన పలు అవకతవకలను సీబీఐ సిట్ తన నివేదికలో వెల్లడించింది. నెయ్యి వాసన వచ్చేందుకు పలు రసాయనాలతో నెయ్యిని తయారు చేశారని సిట్ తెలిపింది. ఆర్థిక అవకతవకలు, అవినీతి ఇందులో ఉన్నాయని వెల్లడించింది. టెండర్ల మంజూరు, నెయ్యి సరఫరా, ల్యాబ్ పరీక్షల నివేదిక విషయంలో అవినీతి చోటు చేసుకుందని సిట్ గుర్తించింది.

సిట్ నివేదిక ప్రకారం కొన్ని కాంట్రాక్టుల ద్వారా వచ్చిన లాభాలను హవాలా మార్గంలో పలు నగరాలకు మళ్లించారు. ఢిల్లీ, చెన్నై, విజయవాడ, హైదరాబాద్ వంటి నగరాల్లో హవాలా నెట్ వర్క్ ల ద్వారా డబ్బు తరలింపులు జరిగాయి. సుమారు రూ. 234.5 కోట్లకు పైగా డబ్బు హవాలా మార్గంలో తరలించారు. ఈ నేపథ్యంలో, ఈ వ్యవహారంలోకి ఎన్ఫోర్స్ మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) రంగ ప్రవేశం చేసింది. మనీలాండరింగ్ నిరోధక చట్టం కింద ఈడీ అధికారికంగా విచారణ ప్రారంభించింది. ఈడీ దర్యాప్తులో అసలైన నిజాలు, సంచలన విషయాలు వెలుగులోకి వచ్చే అవకాశం ఉంది.

# విశాఖ మెట్రో రైలు ప్రాజెక్టుకు పచ్చజెండా

**(మొదటి పేజీ తరువాయి)**

ఈ మేరకు ఈ సానుకూల స్పందన లభించడం గమనార్హం.సోమవారం రాత్రి ఢిల్లీకి చేరుకున్న సీఎం చంద్రబాబు, ఇవాళ పలువురు కేంద్ర మంత్రులతో సమావేశమయ్యారు. ఈ క్రమంలోనే కేంద్ర గృహ, పట్టణ వ్యవహారాల శాఖ మంత్రి మనోహర్ లాల్ ఖట్టర్‌తో ఆయన భేటీ అయ్యారు. ఈ సందర్భంగా విశాఖ మెట్రో ప్రాజెక్టుకు అనుమతి ఇస్తున్నట్లు ఖట్టర్ స్వయంగా చంద్రబాబుకు తెలిపినట్లు సమాచారం. ఈ నిర్ణయంతో విశాఖ మెట్రో ఏర్పాటులో కీలక ముందడుగు పడినట్లయింది.విశాఖపట్నం, విజయవాడ నగరాల్లో రోజురోజుకు పెరుగుతున్న ట్రాఫిక్ రద్దీ, భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని మెట్రో రైల్ ప్రాజెక్టులను చేపట్టాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు కేంద్రానికి ప్రతిపాదనలు కూడా పంపింది. తాజాగా చంద్రబాబు పర్యటన నేపథ్యంలో విశాఖ ప్రాజెక్టుకు ఆమోదం లభించడంతో త్వరలోనే పనులు ముందుకు సాగే అవకాశాలు కనిపిస్తున్నాయి. విజయవాడ మెట్రో ప్రతిపాదనపై కూడా త్వరలో స్పష్టత రావచ్చని అధికారులు భావిస్తున్నారు.

# నేటినుంచి ఎపి బడ్జెట్ సమావేశాలు

**(మొదటి పేజీ తరువాయి)**

ఇక, ఈ నెల 14వ తేదీన 2026-27కి సంబంధించిన బ్జడెట్ ను ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ ప్రవేశ పెట్టనున్నారు. ఏపీ అసెంబ్లీ స్పీకర్ అయ్యన్న పాత్రుడు వరుస సమావేశాలు నిర్వహించారు. భద్రతా ఏర్పాట్లపై సమీక్షించారు. ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలకు నిర్వహించే ఆటలు, సంస్కృతిక కార్యక్రమాలపై స్పీకర్ అయ్యన్న సమీక్ష చేశారు. సీఎస్ విజయానంద్, వివిధ శాఖల అధికారులతో అసెంబ్లీ సమావేశాల నిర్వహణ, సభ్యుల ప్రశ్నలు, వాటికి సమాధానాలపై సమీక్షించారు. డీజీపీ సహా పోలీస్ ఉన్నతాధికారులతో స్పీకర్ అయ్యన్న కీలక సమావేశం నిర్వహించారు. అసెంబ్లీ సమావేశాలకు కల్పించే భద్రతా ఏర్పాట్లపై చర్చించారు.

# వైఎస్ జగన్ భద్రతపై ఆందోళన..

## కేంద్ర హోం శాఖకు వైసీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తలశిల రఘురాం లేఖ..

**ఏపీ బ్యూరో ఇంచార్జ్, ఫిబ్రవరి 10 - (రిపబ్లిక్ న్యూస్ ) -**

తాడేపల్లి :- వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, ఏపీ మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ భద్రతపై వైసీపీ కార్యాలయం ఆందోళన వ్యక్తం చేస్తూ మంగళవారం కేంద్ర హోంశాఖకు లేఖ రాసింది. ఇటీవల జగన్ పర్యటనల్లో పోలీసులు లాస్ట్ మినిట్ లో వారి ఇష్టానుసారం ప్లాన్ చేస్తున్నారని, దీని వెనుక ఏదో కుట్ర దాగున్నట్టు తమకు అనుమానంగా ఉందని ఆ పార్టీ ఎమ్మెల్సీ వైసీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తలశిల రఘురాం పేర్కొన్నారు. దీనిని దృష్టిలో ఉంచుకుని జగన్ కు జెడ్ ప్లస్ కేటగిరీ భద్రత ఇవ్వాలని తలశిల రఘురాం కోరారు. ఫిబ్రవరి 6వ తేదీన తాడేపల్లి నుంచి ఇబ్రహీంపట్నంకు వైఎస్ జగన్ వెళ్తున్న క్రమంలో తీవ్రస్థాయిలో భద్రతా లోపాలు కనిపించాయని పేర్కొన్నారు. 22 కిలోమీటర్ల దూరంలో ఉన్న రూటును కాదని, 47 కిలోమీటర్ల దూరమున్న మార్గాన్ని పోలీసులు సూచించడం పలు అనుమానాలకు తావిచ్చిందన్నారు. జగన్ సెక్యూరిటీకి, పార్టీ ప్రతినిధులకు ఎలాంటి ముందస్తు సమాచారం ఇవ్వకుండా సడన్ గా రూట్ మ్యాప్ మార్చడంపై ఆయన అనుమానం వ్యక్తం చేశారు. ఇలాంటి చర్యలు వీవీఐపీ ప్రాణాలకు ముప్పు తెచ్చిపెడతాయన్నారు. గతంలోనూ పలుమార్లు జగన్ పర్యటనలో భద్రతా లోపాలు జరిగాయని తలశిల లేఖలో పేర్కొన్నారు..

# ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌ల కోసం రూ. 1,200 కోట్లు విడుదల

**రాష్ట్రవ్యాప్తంగా లక్షలాది మంది విద్యార్థులకు అందనున్న తక్షణ ప్రయోజనం**

**బకాయిలన్నీ చెల్లించి, ఇకపై సకాలంలో సాయం అందిస్తామని ప్రభుత్వం హామీ**

**చదువులకు ఎలాంటి ఆటంకాలు ఉండవని మంత్రి నారా లోకేశ్ భరోసా**



ఆంధ్రప్రదేశ్‌లోని లక్షలాది మంది విద్యార్థులకు కూటమి ప్రభుత్వం శుభవార్త చెప్పింది. ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌ల కోసం రూ. 1,200 కోట్లను విడుదల చేసినట్లు విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ మంగళవారం ప్రకటించారు. తాజాగా బ్యాంకు విడుదల ఉత్తర్వుల (బీ=ాం) ద్వారా ఈ నిధులను తక్షణమే విడుదల చేస్తున్నామని, దీనివల్ల విద్యార్థులకు వెంటనే లబ్ధి చేకూరుతుందని ఆయన తెలిపారు.ఈ సందర్భంగా మంత్రి నారా లోకేశ్ సోషల్ మీడియాలో స్పందిస్తూ.. “విద్యార్థులు, వారి తల్లిదండ్రులకు మా హామీ ఒక్కటే. ఇకపై చదువులకు ఎవరికీ ఎలాంటి ఆటంకాలు ఎదురుకావు. పెండింగ్‌లో ఉన్న బకాయిలన్నింటినీ పూర్తిగా చెల్లించి, భవిష్యత్తులో సకాలంలో సాయం అందించడమే మా ప్రభుత్వ స్పష్టమైన నిబద్ధత,“ అని వివరించారు.ప్రభుత్వం అండగా ఉంటుందని విద్యార్థులకు భరోసా ఇచ్చారు. “మీ ప్రభుత్వం మీకు తోడుగా ఉంది, మీరంతా ధైర్యంగా చదువుకోండి“ అని లోకేశ్ పిలుపునిచ్చారు. ఈ నిధుల విడుదలతో విద్యార్థులు, వారి తల్లిదండ్రులపై ఆర్థిక భారం తగ్గుతుందని ప్రభుత్వం భావిస్తోంది.

# జీఎస్‌డీపీపై తప్పుడు లెక్కలు

రాష్ట్రం వేగంగా అభివృద్ధి చెందుతోందనే భ్రమ కల్పించేందుకే ఈ అబద్ధపు ప్రచారం చేస్తున్నారని జగన్ దుయ్యబట్టారు.ప్రభుత్వం విడుదల చేసిన వివరాల ప్రకారం, 2024-25 ఆర్థిక సంవత్సరంలో రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ 11.75 శాతం వృద్ధి సాధించిందని, 2025-26లో ఇది 10.75 శాతంగా ఉంటుందని అంచనా వేస్తున్నట్లు పేర్కొనడాన్ని జగన్ తప్పుబట్టారు. ఈ వృద్ధి రేటుతో దేశంలోనే మూడో స్థానంలో ఉన్నామని ప్రభుత్వం చెప్పుకోవడం హాస్యాస్పదమన్నారు. ఈ లెక్కలు ఏ స్వతంత్ర సంస్థ ఇచ్చినవి కావని, కేవలం చంద్రబాబు కార్యాలయంలో సృష్టించినవని ఆయన విమర్శించారు.

ప్రభుత్వం చెబుతున్న వృద్ధి నిజమైతే, పన్నుల రాబడిలో కూడా అదే స్థాయి పెరుగుదల కనిపించాలని జగన్ అన్నారు. కానీ, కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ (కాగ్) ఈ ఆర్థిక సంవత్సరం మొదటి 9 నెలలకు విడుదల చేసిన లెక్కలు ప్రభుత్వ బూటకపు ప్రచారాన్ని బట్టబయలు చేశాయని తెలిపారు. గత రెండేళ్లలో రాష్ట్ర పన్నుల రాబడి వృద్ధి సగటున కేవలం 1.97 శాతంగా మాత్రమే ఉందని, ఇది దిగ్భ్రాంతికరమని అన్నారు. “11 శాతం పైగా జీఎస్‌డీపీ వృద్ధి సాధిస్తున్న రాష్ట్రంలో పన్నుల రాబడి 2 శాతం లోపు ఎలా ఉంటుంది? ఈ వింత గణాంకాలు చూసి ప్రపంచ ఆర్థికవేత్తలు కూడా ఆశ్చర్యపోతారు“ అని జగన్ ఎద్దేవా చేశారు.ఇదే సమయంలో, దేశంలోని 23 రాష్ట్రాలకు సంబంధించిన పన్నుల రాబడి వృద్ధిపై ‘కాగ్‘ విడుదల చేసిన గణాంకాలను జగన్ ప్రస్తావించారు. ఈ జాబితాలో ఆంధ్రప్రదేశ్ అట్టడుగు నుంచి రెండో స్థానంలో, అంటే 22వ ర్యాంక్‌లో నిలవడం సిగ్గుచేటని అన్నారు. ఇదే చంద్రబాబు ‘22వ ర్యాంక్ విజన్‘ అంటూ ఆయన సెటైర్లు వేశారు. చంద్రబాబు నాయకత్వంలో ఏపీ ఏదైనా విషయంలో మొదటి స్థానంలో ఉందంటే అది అప్పులు, అవినీతి, రాజకీయ కక్ష సాధింపులు, తప్పుడు ప్రచారంలో మాత్రమేనని జగన్ తీవ్రంగా విమర్శించారు.

# అమరావతి పై చట్టం చేయండి

**(మొదటి పేజీ తరువాయి)**



అంశాలపైనా కేంద్ర హోంమంత్రితో సీఎం చంద్రబాబు చర్చించినట్లు తెలుస్తోంది. అలాగే కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌తోనూ సీఎం చంద్రబాబు సమావేశమయ్యారు. కేంద్రం నుంచి రాష్ట్రానికి రావాల్సిన నిధులు, వివిధ ప్రాజెక్టులకు అనుమతులు తదితర అంశాలపై ఆమెతో చర్చించారు. సీఎం వెంట రాష్ట్రానికి చెందిన కేంద్రమంత్రులు రామ్మోహన్‌నాయుడు, పెమ్మసాని చంద్రశేఖర్, రాష్ట్ర ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్, పలువురు ఎంపీలు ఉన్నారు.

దిల్లీ పర్యటనలో ఉన్న ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు శివరాజ్ సింగ్ చౌహాన్‌తో భేటీ అయ్యారు. రాష్ట్రంలో వ్యవసాయం సహా అనుబంధ రంగాల అభివృద్ధికి తీసుకుంటున్న చర్యలపై కేంద్ర మంత్రితో సీఎం చర్చించారు. కమ్యూనిటీ మేనేజ్డ్ నేచురల్ ఫార్మింగ్‌ను విస్తరించడానికి నిధులు విడుదల చేయాలని కోరారు. రసాయన ఎరువుల వాడకం తగ్గించడం వల్ల అందించే ప్రోత్సాహకాలను ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. 2024-25 సంవత్సరానికి సంబంధించి రూ.216 కోట్లు ఇవ్వాలని కోరారు. 2024-25లో సాగులో రసాయనాల వినియోగం 2.28 శాతం మేర తగ్గించామని వివరించారు. రాష్ట్రవ్యాప్తంగా సేంద్రియ సాగును ప్రోత్సహిస్తున్నామని.. ఇప్పటి వరకు 18 లక్షల మంది రైతులు 8 లక్షల హెక్టార్లలో సేంద్రియ సాగుకు మొగ్గు చూపుతూ సమ్మతి తెలిపారని చెప్పారు. ఆంధ్రప్రదేశ్‌లో కొబ్బరి సాగు అభివృద్ధి చేయడానికి రూ.200 కోట్ల మేర సాయం చేయాలని కోరారు. కోకోనట్ ప్రాసెసింగ్ పార్క్ ఏర్పాటు, కర్ణాటక తరహాలో మోడ్రన్ టెండర్ కోకోనట్ మార్కెట్ల ఏర్పాటు, కొబ్బరి రైతులకు అధునాతన పద్ధతులపై శిక్షణ, నర్సరీల విస్తరణకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఏపీలో మఖానా డెవలప్‌మెంట్ బోర్డు ఏర్పాటు చేయాలని కోరారు. కొల్లేరు సరస్సు ప్రాంతంలో 50వేల ఎకరాల్లో మఖానా సాగుకు అనుకూల వాతావరణం ఉందని, అవసరమైన ప్రోత్సాహకాలు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. దేశ వ్యవసాయ రంగంలో ఏపీ వాటా 10 శాతం ఉందని గ్రామీణాభివృద్ధిశాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ తెలిపారు. ఏపీ హార్టికల్చర్ హబ్‌గా మారుతోందని ఈ సందర్భంగా కేంద్రమంత్రి అన్నారు. రాష్ట్రంలో జీడిపప్పు, కాఫీ, కోకో, కొబ్బరి ఎక్కువగా పండుతోందని, రైతులకు మద్దతు ధర దక్కేలా చూస్తామన్నారు. ఆత్మనిర్భర్ భారత్ లక్ష్య సాధనలో ఏపీ పాత్ర కీలకమన్నారు. ఏపీ వ్యవసాయాభివృద్ధికి కేంద్రం అన్ని విధాలుగా అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. ఇందు కోసం కేంద్రం ప్రత్యేక బృందాన్ని నియమించిందని చెప్పారు. కేంద్ర పథకాలు, సాంకేతికత విషయంలో ఏపీకి అండగా నిలుస్తామని హామీ ఇచ్చారు. మత్స్యరంగం, పశుపోషణ అభివృద్ధికి సాయం చేస్తున్నట్టు చెప్పారు. సేంద్రియ సాగు, పామాయిల్ ఉత్పత్తిలో ఏపీ బాగా పనిచేస్తోందన్నారు. సేంద్రియ సాగు విస్తరణకు అన్ని విధాలుగా సాయం చేస్తామని తెలిపారు.

# తెలంగాణలో నేడు మున్సిపల్ ఎన్నికలు

**(మొదటి పేజీ తరువాయి)**

రాష్ట్రంలోని 116 మున్సిపాలిటీలు, 7 కార్పొరేషన్ల పరిధిలో బుధవారం పోలింగ్ జరుగనున్నది. ఉదయం 7 గంటల నుంచే పోలింగ్ ప్రక్రియ ప్రారంభంకానున్నది. సాయంత్రం 5 వరకు పోలింగ్ జరగనుంది. ఈ మేరకు రాష్ట్ర ఎన్నికల సంఘం ఇప్పటికే అన్ని ఏర్పాట్లను పూర్తిచేసింది. ఈ నెల 13న ఓట్ల లెక్కింపుతో ఫలితాలు వెల్లడికానున్నాయి.. ఆ రోజే నగర, పట్టణ ప్రజానీకం ఎవరి వైపు మొగ్గు చూపిందనే ఉతంఠకు తెరపడనున్నది. జిల్లాలవారీగా ఏర్పాటు చేసిన పంపిణీ కేంద్రాల నుంచి బ్యాలెట్ బాక్సులు, ఎన్నికల సామగ్రిని ఆయా పోలింగ్ కేంద్రాలకు మంగళవారం తరలించారు. ఎన్నికల సిబ్బంది ఇప్పటికే తమకు కేటాయించిన కేంద్రాలకు వాహనాల్లో వెళ్లారు. ఎన్నికలు జరిగే పురపాలికల్లో పోలీసులు గట్టి భద్రత ఏర్పాటు చేశారు. అలాగే సమస్యాత్మక ప్రాంతాల్లో అవాంఛనీయ ఘటనలు జరుగకుండా భారీ భద్రత ఏర్పాటు చేశారు.బ్యాలెట్ బాక్సులు, పత్రాలను పోలీస్ భద్రత నడుమ స్ట్రాంగ్ రూమ్‌ల నుంచి రాష్ట్రంలోని డిస్టిబ్యూషన్ కేంద్రాలకు ఎన్నికల అధికారులు తరలించారు. అక్కడి నుంచి మంగళవారం ప్రతి పోలింగ్ కేంద్రానికి తరలించారు. ఎన్నికలు ప్రశాంతంగా జరిగేందుకు రాష్ట్రవ్యాప్తంగా వేల సంఖ్యలో పోలీసు బలగాలను మోహరించారు. సమస్యాత్మక, అతి సమస్యాత్మక కేంద్రాలను గుర్తించి అకడ సీసీ కెమెరాలు, వెబ్ కాస్టింగ్ సౌకర్యం కల్పించారు. ఓటర్లు ఎన్నికల సంఘం సూచించిన 12 రకాల గు ర్తింపు పత్రాల్లో ఏదైనా ఒకటి వెంట తెచ్చుకోవాల్సి ఉంటుంది. 11న జరుగనున్న మున్సిపాలిటీలు, కార్పొరేషన్ల సాధారణ ఎన్నికల ఏర్పాట్లపై ఉన్నతాధికారులతో రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణికుముదిని ఇప్పటికే వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. పోలింగ్ పక్రియ కోసం సిబ్బంది నియామకం, వారికి అందించిన శిక్షణపై సమీక్షించారు. ఎన్నికలు సజావుగా సాగేందుకు అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. డిజిపి కూడా పోలీస్ అధికారులకు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారు.

# శ్రీశైలంలో ఉద్రిక్తత

## శివ స్వాములపై పోలీసుల లాఠీ లాఠీ ఛార్జ్



**శ్రీశైలంఫిబ్రవరి 10 - (రిపబ్లిక్ న్యూస్ ):** మహా శివరాత్రి బ్రహ్మోత్సవాల సందర్భంగా సోమవారం శ్రీశైలం ఆలయంలో శ్రీశ్రీశ్రీ భ్రమరాంబిక సమేత మల్లికార్జున స్వామి వారిని దర్శించుకోవడానికి వేలాది మంది శివ భక్తులు పోటెత్తారు. జనసమూహాన్ని అదుపు చేయడానికి పోలీసులు శివ భక్తులపై లాఠీలను జులపించారు. లాఠీలతో కొడుతూ భయభ్రాంతులకు గురి చేశారు. శివ భక్తులని మరచి పోలీసులు లాఠిఛార్జ్ చేయడంతో మల్లన్న క్షేత్ర ప్రాంతంలో ఉద్రిక్తత వాతావరణం నెలకొంది. ఉదయం నుంచి భక్తుల రద్దీ విపరీతంగా పెరిగింది. ఐదు గంటల నుంచే భక్తులు, శివస్వాములు క్యూలైన్లలో వేచి ఉన్నారు. గంటలు గడుస్తున్నా క్యూ లైన్‌లు ముందుకు జరగలేదు. దీంతో భక్తుల్లో అసహనం మొదలైంది. కనీసం తాగేందుకు కూడా నీరు అందుబాటులో లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. దర్శనం కోసం ఎదురుచూసే కొందరు భక్తులు ఉక్కపోత, నీరసంతో ఇబ్బందులు ఎదుర్కొన్నారు. కనీస సౌకర్యాలు ఏర్పాటు చేయలేదని భక్తులు ఆరోపించారు. ఆలయ ఈవోకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. కాసేపటికే పరిస్థితి చేయిదాటి పోయింది. శివస్వాములు క్యూలైన్ల నుంచి బయటకు వచ్చి నిరసన తెలియజేశారు. దీంతో మల్లన్న ఆలయంలో ఉద్రిక్త పరిస్థితి నెలకొంది. అదే సమయంలో ఎస్పీ సునీల్, ఏఎస్పీ యుగంధర్ బాబు రంగంలోకి దిగారు. భక్తుల ఆగ్రహంతో ఉన్నారు. దీంతో పోలీసులు అదుపుచేసేందుకు స్వల్ప లాఠీ ఛార్జ్ చేయాల్సి వచ్చింది. ఈ క్రమంలోనే ఏఎస్పీ యుగంధర్ బాబు లాఠీతో భక్తులను బెదిరిస్తూ, వారిని చెదరగొట్టే ప్రయత్నం చేసినట్టుగా వీడియోలో కనిపిస్తుంది. శివస్వాములపై పోలీసులు లాఠీలు లేపడం ఏంటని భక్తులు ప్రశ్నిస్తున్నారు. ఇక చేసేదేమీ లేక చాలా మంది శివస్వాములు రాజగోపురం నుంచే స్వామి వారిని దర్శనం చేసుకోకుండానే వెనక్కు తిరిగారు. ఆలయ అధికారులు ముందస్తు ఏర్పాట్లను చేయలేదని శివ భక్తులు మండిపడ్డారు. వేలాది మంది భక్తులు, ముఖ్యంగా శివ దీక్ష తీసుకున్నవారు తెల్లవారుజాము నుండే ఆలయం వద్దకు చేరుకున్నారు. కొంత మంది భక్తులు ముఖ్యంగా శివ స్వాములు క్యూ లైన్లలో ఎక్కువసేపు వేచి ఉండటంతో ఆందోళనకు గురై ఆలయ అధికారులకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. వారిలో కొందరు బారికేడ్లను దాటి ఆలయ ద్వారాల వైపు చొరబడేందుకు యత్నించారు. పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని అదుపులోకి తెచ్చారు. వీఐపీలకు ప్రాధాన్యత ఇస్తూ తమను గంటల తరబడి వేచి ఉండమని బలవంతం చేశారని శివ స్వాములు ఆరోపించారు. శ్రీశైలం ఆలయ కార్య నిర్వహణాధికారి శ్రీనివాసరావు క్యూ లైన్ల వద్దకు చేరుకుని ఆందోళన చెందుతున్న భక్తులను శాంతింపజేసే ప్రయత్నం చేశారు. 11 రోజుల బ్రహ్మోత్సవాలలో మొదటి ఐదు రోజుల్లో శివ దీక్ష భక్తులకు మాత్రమే స్పర్శ దర్శనం అనుమతిస్తామని ఆలయ అధికారులు స్పష్టం చేశారు. ఇతర భక్తులకు కూడా దర్శనం కల్పించడానికి శివ దీక్ష భక్తులను రెండు గంటల పాటు నిలిపివేస్తారు. ఈ ప్రక్రియలో కొంత మంది భక్తులు అసహనానికి గురై గొడవ పడ్డారని అధికారులు తెలిపారు. భక్తుల రద్దీ దృష్ట్యా ఆలయ నిర్వహణకు సహకరించాలని, ఓపికగా ఉండాలని ఆయన విజ్ఞప్తి చేశారు. శివ స్వాములు పోలీసుల వైఖరిని తప్పుపడుతూ మల్లికార్జున స్వామి వారిని దర్శించుకోవడానికని దూర ప్రాంతాల నుంచి వచ్చామని మమ్మల్ని టెర్రరిస్టులాగా భావించి లాఠిచార్జ్ చేయడమేంటని శివ స్వాములు ప్రశ్నించారు. అర్ధరాత్రి 12 గంటల నుంచి మరుసటి రోజు మధ్యాహ్నం అవుతున్న క్యూలోనే వేచి ఉన్నామని తిండి తిప్పలు లేక చిన్న పిల్లలు అల్లాడుతున్నారని ఇంత దరిద్రమైన పాలకమండలిని ఇంత దారుణమైన ప్రభుత్వాన్ని ఎన్నడూ చూడలేదని శివ స్వాములు కన్నేరా చేశారు..

# ఉల్లిపాయల మాటున గంజాయి స్మగ్లింగ్..

## గుట్టురట్టు చేసిన అన్నమయ్య జిల్లా పోలీసులు..!

**రూ. 44.65 లక్షలు విలువ చేసే సుమారు 179 కేజీల గంజాయి స్వాధీనం.. -ఒక ఆటో, ఇద్దరు నిందితుల అరెస్ట్ మరో నలుగురి కోసం గాలింపు..**





**మదనపల్లి ఫిబ్రవరి 10 - (రిపబ్లిక్ న్యూస్ ) -**

జిల్లాలో మాదకద్రవ్యాల రవాణాపై ఉక్కుపాదం మోపుతున్న పోలీసు యంత్రాంగం మరో భారీ గంజాయి స్మగ్లింగ్‌ను ఛేదించింది. ఉల్లిపాయల వ్యాపారం ముసుగులో గుట్టుచప్పుడు కాకుండా గంజాయి తరలిస్తున్న ముఠాను మదనపల్లె తాలూకా పోలీసులు గుట్టు రట్టు చేశారు. ఈ కేసుకు సంబంధించిన వివరాలను మంగళవారం జిల్లా ఎస్పీ ధీరజ్ కునుబిల్లి ఐపీఎస్ మీడియాకు వివరాలు వెల్లడించారు. ఎస్పీ ఆదేశాల మేరకు మదనపల్లె డీఎస్పీ మహేంద్ర పర్యవేక్షణలో మదనపల్లె తాలూకా ఇన్స్ పెక్టర్ కళా వెంకటరమణ మరియు సిబ్బంది మదనపల్లె - తిరుపతి ప్రధాన రహదారిలోని యర్రగానిమిట్ట వద్ద పోలీసులు విస్తృతంగా వాహనాల తనిఖీ చేపట్టారు. తనిఖీల్లో భాగంగా లగేజీ ఆటోను తనిఖీ చేశారు. పైన ఉల్లిపాయల బస్తాలను పేర్చారు. పోలీసులకు అనుమాన మొచ్చి విస్తృతంగా సోదాలు నిర్వహించారు. ఉల్లిపాయలను కిందకు దింపి చూస్తే పోలీసులకు మైండ్ బ్లాక్ అయింది. ఉల్లిపాయల కింద తొమ్మిది బస్తాల్లో దాచిన దాదాపు 179 కేజీల గంజాయి బయటపడింది. పైగా ఆటోకు నెంబర్ కూడా లేదని గుర్తించారు. దీని విలువ సుమారు రూ. 44 లక్షల 65 వేలు ఉంటుందని అంచనా వేశారు.

### అరెస్టయిన నిందితులు..

పోలీసులు నిందితులిద్దరిని అదుపులోకి తీసుకుని విచారించి వారి వివరాలను వెల్లడించారు. ఆవుల నాగరాజ (23) ఆటో డ్రైవర్, చంద్ర కాలనీ ఆవుల సుగుణ (29) చంద్ర కాలనీ ఇద్దరిని మదనపల్లి వాసులుగా గుర్తించారు. వీరిపై మదనపల్లె తాలూకా పోలీస్ స్టేషన్‌లో Crime No. 49/2026 (ఎన్డీ పీఎస్ యాక్ట్) కింద కేసు నమోదు చేశారు. ఈ ముఠాలో ఉన్న మరో నలుగురు వ్యక్తులు ప్రస్తుతం పరారీలో ఉన్నారని, వారిని కూడా త్వరలోనే అరెస్ట్ చేస్తామని ఎస్పీ ధీరజ్ కునుబిల్లి తెలిపారు.

### యువత భవిష్యత్తుతో ఆడుకుంటే కఠిన చర్యలు - ఎస్పీ హెచ్చరిక..

ఈ సందర్భంగా ఎస్పీ మీడియాతో మాట్లాడుతూ "మదనపల్లె పరిసర ప్రాంతాల్లో యువతను మత్తుకు బానిసలుగా చేస్తున్న ముఠాలపై ప్రత్యేక నిఘా ఉంచామని గంజాయి రవాణా చేసినా, విక్రయించినా చట్టపరంగా అత్యంత కఠినమైన చర్యలు తీసుకుంటామని ప్రజలు కూడా ఇటువంటి అసాంఘిక కార్యకలాపాలపై పోలీసులకు సమాచారం అందించి జిల్లాను డ్రగ్స్ రహిత జిల్లాగా మార్చడంలో సహకరించాలని కోరారు. భారీ గంజాయిని పట్టుకున్న మదనపల్లె తాలూకా పోలీస్ అధికారులను మరియు సిబ్బందిని ఎస్పీ ఈ సందర్భంగా ప్రత్యేకంగా అభినందించారు..

# లేబర్ కోడ్స్ ను తిప్పి కొడదాం

## దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేద్దాం



**కల్లూరు ప్రతినిధి, ఫిబ్రవరి 10,,(ప్రజా రిపబ్లిక్ న్యూస్)**

మంగళవారం రోజు,ఫిబ్రవరి 12వ తేదీన 4 లేబర్ కోడ్స్ వ్యతిరేకంగా జరిగే దేశవ్యాప్తబిసార్వత్రికబిసమ్మెను జయప్రదం చేయాలని కోరుతూ ఉద్యోగ, కార్మిక, రైతుసంఘాల ఆధ్వర్యంలో జరిగే సమ్మెను జయప్రదం చేయాలని కోరుతూ ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం కల్లూరు మండలం సుమతి ఆధ్వర్యంలో ఆటో ప్రచార జాత లో భాగంగా పెద్దటేకూరు గ్రామం జరిగిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం అధ్యక్షుడు ఎ నాగేంద్రయ్య ఆంధ్రప్రదేశ్ సంఘం కల్లూరు మండల కార్యదర్శి .బి.బి.రాముడు పాల్గొని ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాత కార్మిక చట్టాలను అమలు చేయాలని వ్యవసాయ రంగానికి డాక్టర్ స్వామినాథన్ కమిటీ సిఫారసులు అమలు చేయాలని రైతుల పండించిన అన్ని రకాల పంటలకుజ2+50 శాతం గిట్టుబాటు ధరలు కల్పించి ఆ ధరలను చట్టబద్ధం చేయాలని 2023 విద్యుత్ సవరణ చట్టాలను రద్దుచేసి ఉచిత విద్యుత్ విధానాన్ని అమలు చేయాలని 2025 విత్తన చట్టాన్ని రద్దు చేయాలని బిజీ. రాంజీ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని రద్దుచేసి మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని యధావిధిగా కొనసాగించాలని కార్మికులు కర్షకులు అఖిలపక్ష రైతు సంఘాల ఆధ్వర్యంలో కర్నూలులో దేశవ్యాప్తంగా జరుగు సమ్మెను ఫిబ్రవరి 12 నిర్వహించడం జరుగుతుందని పెద్ద ఎత్తున రైతు నాయకులు రైతులు కార్మికులు తరలిరావాలని దేశవ్యాప్త సమ్మె జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు, పుల్లన్న, ఖాదర్ బాషా, అల్లిపెర, సుంకన్న మద్దయ్య తదితర రైతు కూలీలు రైతులు పాల్గొన్నారు

# శివ స్వాములకు ఏర్పాటు చేసిన భిక్ష కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న పాణ్యం మాజీ ఎమ్మెల్యే కాటసాని భూపాల్ రెడ్డి



**కల్లూరు ప్రతినిధి,**
**ఫిబ్రవరి 10,(ప్రజా రిపబ్లిక్ న్యూస్)**

మంగళవారం రోజు,శివ స్వాములకు ఏర్పాటు చేసిన భిక్ష కార్యక్రమాలకు ముఖ్య అతిథులుగా హాజరై, పూజ కార్యక్రమంలో పాల్గొని బిక్ష ను చేసిన వైయస్సార్సీపి నంద్యాల జిల్లా అధ్యక్షులు, పాణ్యం మాజీ ఎమ్మెల్యే కాటసాని రామభూపాల్ రెడ్డి కర్నూలు నగరంలోని నందికొట్కూరు రోడ్డు రవీంద్ర కాలేజీ సమీపంలో వీరశైవలింగాయత్ సేవా సమితి వారి ఆధ్వర్యంలో శివ స్వాములకు బిక్ష ను ఏర్పాటు చేశారు. వారి ఆహ్వానం మేరకు పూజ కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి శివస్వాములతో కలిసి బిక్ష ను చేసిన వైఎస్ఆర్సీపీ నంద్యాల జిల్లా అధ్యక్షులు, పాణ్యం మాజీ ఎమ్మెల్యే కాటసాని రామభూపాల్ రెడ్డి అనంతరం కర్నూలు నగరంలోని నందికొట్కూరు రోడ్డు గార్గేపురం చెరువు దగ్గర ఉన్న సాయి మీనాక్షి సుందరేశ్వర ఆయలంలో శివ స్వాములకు బిక్ష ను ఏర్పాటు చేసిన కల్లూరు అర్బన్ : 20వ వార్డు కార్పొరేటర్ నాగ లక్ష్మీ రెడ్డి బిక్ష కార్యక్రమాన్ని ముఖ్య అతిథిగా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి, శివస్వాములకు బిక్ష ను వడ్డించిన వైఎస్ఆర్సీపీ నంద్యాల జిల్లా అధ్యక్షులు, పాణ్యం మాజీ ఎమ్మెల్యే కాటసాని రామభూపాల్ రెడ్డి ఈ కార్యక్రమంలో శివదిక్షదారులు మరియు నాయకులు తదితరులు పాల్గొన్నారు

# పుంగనూరులో అమ్మకానికి మైనర్ బాలిక..

## రెండు లక్షలకు బేరం.. -మైనర్ బాలికను రెండో వివాహం చేసుకున్న వృద్ధుడు..

**అన్నమయ్య జిల్లా బ్యూరో, ఫిబ్రవరి 10 - (రిపబ్లిక్ న్యూస్ ) -**

అన్నమయ్య జిల్లాలో అమానుష ఘటన వెలుగు చూసింది. పుంగనూరులోని బీడీ కాలనీలో ఓ తల్లి మైనర్ కూతురును అమ్మకానికి పెట్టింది. రూ. 2 లక్షల కోసం కన్నతల్లి దిగజారిన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. బీడీ కాలనీలో ఉంటున్న రామరాజు శోభ దంపతులకు ముగ్గురు ఆడపిల్లలున్నారు. అయితే తల్లి శోభ పెద్ద కూతురుని పక్కా ప్లాన్‌తో అమ్మేసింది. భార్యాభర్తలు రామరాజు, శోభ మధ్య విభేదాలు తలెత్తాయి. అయితే 2 నెలల క్రితం భర్త రామరాజు తో గొడవపడి శోభ ఇంటి నుంచి వెళ్లిపోయింది. పుంగనూరులోని టిడ్కో ఇళ్ళలో ఉంటున్న శోభ రెడ్డెప్ప అనే మధ్యవర్తి ద్వారా కూతురును అమ్మకానికి ప్రయత్నించింది. ఈ మేరకు చూడాలని ఉందంటూ పెద్ద కూతురుని ఇంటికి పిలిపించుకుంది. కర్ణాటకలోని రాయల్పాడుకు చెందిన రెడ్డి రాజశేఖర్ (54) రెండో పెళ్లి చేసుకునేందుకు ప్రయత్నిస్తున్నట్లు తెలుసుకున్న రెడ్డప్ప శోభతో బేరసారాలు ఆడాడు. శోభతో మాట్లాడి రూ.2 లక్షలకు ఒప్పందం కుదుర్చుకున్నాడు. ఈ



మేరకు సదురు వ్యక్తి రాజశేఖర్ మైనర్ బాలికను రెండో పెళ్లి చేసుకున్నాడు. ఈ తంతు అంతా మైనర్ బాలిక తల్లి శోభ దగ్గరుండి వివాహం జరిపించడం గమనార్హం. పెళ్లి చేసుకున్న సదురు వ్యక్తి ఆ మైనర్ బాలికను బెంగళూరుకు తీసుకెళ్లాడు. అనంతరం రాజశేఖర్ మైనర్ బాలికను చిత్రహింసలకు గురి చేయడంతో భరించలేక పోయింది. దీంతో ఆ బాలిక స్వయాన చిన్నాన్నకు ఫోన్ ద్వారా సమాచారం ఇచ్చింది. తొలుత ఆయన షాక్ కు గురయ్యాడు. ఆయన తక్షణమే తేరుకుని ఆ మైనర్ బాలిక ఉన్న జాగాను విచారించి బెంగళూరుకు వెళ్లి ఆ మైనర్ బాలికలను తన వెంట తీసుకొచ్చేశాడు. అనంతరం చిన్నాన్నతో కలిసి పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో బాలిక ను ఐసిడిఎస్ సిబ్బందికి అప్పగించి పోలీసులు దర్యాప్తు చేపట్టారు. కర్ణాటకలో జరిగిన ఘటనగా భావించి పుంగనూరు పోలీసులు కేసు నమోదు చేయలేదు. బాలిక కు తగిన సంరక్షణ కల్పించేలా ఐసీడీఎస్ అధికారులకు అప్పగించారు.

### మైనర్ చదువుకునేందుకు ఏర్పాట్లు..

ఇక మైనర్ బాలిక అమ్మకం వ్యవహారం వెలుగులోకి రావడంతో జిల్లా యంత్రాంగం సీరియస్ గా స్పందించింది. ఈ మేరకు ఐసీడీఎస్ అధికారుల చేత విచారణ చేపట్టింది. తల్లితండ్రులకు కౌన్సెలింగ్ నిర్వహించిన ఐసీడీఎస్ సిబ్బంది చదువు కోవాలనుకున్న బాలిక కలను తీర్చేందుకు చర్యలు చేపట్టారు. ఉన్నత అధికారులకు సమాచారం ఇచ్చిన అధికారుల ఆదేశాల మేరకు బాలిక చదువుకునే ఏర్పాట్లు చేస్తామని తెలిపారు..

# 100% ఉత్తీర్ణత లక్ష్యంగా పదో తరగతి విద్యార్థులకు మోడల్ ప్రశ్నాపత్రాల పంపిణీ

**కర్నూలులో 200 మంది ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు శంకరాస్ఆదర్శ విద్యాసంస్థల సహకారం**



**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ ఫిబ్రవరి 10)**

శంకరాస్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ హరికృష్ణ కర్నూలు బి.క్యాంప్ ప్రాంతంలోని బాలికల, బాలుర ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న పదో తరగతి విద్యార్థులకు మోడల్ ప్రశ్నాపత్రాలను పంపిణీ చేశారు.
శంకరాస్ మరియు ఆదర్శ విద్యాసంస్థల సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో సుమారు 200 మంది విద్యార్థులకు పుస్తకాలను అందజేశారు. ఈ సందర్భంగా ధర్మేంద్ర రూరల్ అండ్ డెవలప్మెంట్ సొసైటీ అధినేత డాక్టర్ వి.ఆర్. రావు మాట్లాడుతూ, విద్యార్థులు పదో తరగతి పరీక్షల్లో 100 శాతం ఉత్తీర్ణత సాధించాలని ఆకాంక్షించారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న పేద విద్యార్థులకు ప్రతి సంవత్సరం తమ వంతు సహాయం అందిస్తున్నామని తెలిపారు. శంకరాస్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ హరికృష్ణ చొరవతోనే ఈ మోడల్ పుస్తకాలు పంపిణీ చేసినట్లు రాము యాదవ్ తెలిపారు. విద్యార్థులు కష్టపడి చదివి కర్నూలు జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని వారు ఆకాంక్షించారు.

# పదవ తరగతి విద్యార్థులకు స్టడీ మెటీరియల్ ను ఉచితంగా పంపిణీ చేసిన జడ్పీటీసీ బైసాని జ్యోతి..



**ఏపీ బ్యూరో ఇంచార్జ్, ఫిబ్రవరి 10 - (రిపబ్లిక్ న్యూస్ ) -**

పదవ తరగతి పరీక్షల్లో హాజరుకానున్న విద్యార్థుల కోసం వారి ప్రయోజనర్థం "సాక్షి " ముద్రించిన స్టడీ మెటీరియల్ ను తంబళ్లపల్లె నియోజకవర్గ శాసనసభ్యులు పెద్దిరెడ్డి ద్వారకానాథ్ రెడ్డి ఆదేశాల మేరకు కురబలకోట జడ్పీటీసీ బైసాని జ్యోతి చంద్రశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం పదో తరగతి విద్యార్థులకు ఉచితంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జడ్పీటీసీ బైసాని జ్యోతి మాట్లాడుతూ స్టడీ మెటీరియల్ ను క్షుణంగా అనుభవజ్ఞులైన నిపుణులచే రూపొందించబడిన పదవ తరగతి స్టడీ మెటీరియల్ విద్యార్థినీ, విద్యార్థులకు ఎంతో దోహదపడుతుందని ఈసారి పదవ తరగతి విద్యార్థినీ విద్యార్థులు బాగా చదివి అత్యధిక మార్కులు సాధించాలని బైసాని జ్యోతి కోరారు. పబ్లిక్ పరీక్షలు రాయనున్న విద్యార్థులు ఉజ్వల భవిత సొంతం చేసుకోవాలని ఆకాంక్షించారు. ఇందుకు "సాక్షి" స్టడీ మెటీరియల్ దోహదం చేస్తుందని వెల్లడించారు. ప్రతి విద్యార్థి క్రమశిక్షణతో విద్యను అభ్యసించి భవిష్యత్తులో ఉన్నత శిఖరాలకు అధిరోహించి తల్లిదండ్రులకు, సమాజానికి మంచి గుర్తింపు తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయు రాలు శ్రీదేవి, ఉపాధ్యాయులు వెంకట శివయ్య, గంగాధర్, పీడీ మహేంద్ర, ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు, యువ నాయకులు శెట్టి భాను ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు..

# రాజకీయ లబ్ధి కోసం తిరుమల శ్రీవారి ప్రతిష్ఠకు భంగం కలిగిస్తారా..!

**- భక్తుల మనోభావాలను దెబ్బతీస్తారా..**

**- రాజకీయ లబ్ధి కోసమే చంద్రబాబు దిగజారుడు ఆరోపణలు..నిస్సార్ అహమ్మద్**







**అన్నమయ్య జిల్లా బ్యూరో, ఫిబ్రవరి 10 - (రిపబ్లిక్ న్యూస్ ) -**

భక్తుల మనోభావాలతో సీఎం చంద్రబాబునాయుడు, కూటమి నేతలు ఆటలు ఆడుతూ రాజకీయ స్వప్రయోజనాల కోసం శ్రీవారి లడ్డూ నుంచి శ్రీశైలం మల్లన్న లడ్డూ వరకు దిగజారుడు ఆరోపణలు చేస్తున్నారని మదనపల్లి వైయస్ఆర్ సీపీ సమన్వయకర్త నిస్సార్ అహమ్మద్ మండిపడ్డారు. ఈ సందర్భంగా మంగళవారం మదనపల్లి పట్టణ పరిధిలోని అవెన్యూ రోడ్డు లో గల వైయస్ఆర్ సీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో సీఎం చంద్రబాబునాయుడు మరియు కూటమి నేతల తీరుపై ఆయన విమర్శలు గుప్పించారు. ప్రపంచంలోని కోట్లాది మంది భక్తుల విశ్వాసం, నమ్మకం దెబ్బ తీసే విధంగా పవిత్రమైన లడ్డూ ప్రసాదంపై రోజుకో రీతిన ఆరోపణలు చేయడం చంద్రబాబు నాయుడు దిగజారుడు రాజకీయానికి పరాకాష్ఠ అంటూ ఘాటు విమర్శలు చేశారు. ప్రభుత్వ వైఫల్యాలు కప్పి పుచ్చుకునేందుకు డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారని అందులో భాగంగా కల్తీ మద్యమని ఒకసారి వివేకానందరెడ్డి హత్య మరోసారి చివరకు శ్రీవారి లడ్డూలో కల్తీ జరిగిందని దుష్ప్రచారం మొదలెట్టారని ఆయన విమర్శించారు. సీఎం చంద్రబాబునాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, నారా లోకేష్ కూటమి నేతలు తిరుమల లడ్డూ ప్రసాదంలో జంతు కొవ్వు, పంది కొవ్వు కలిసిందని ప్రచారం చేశారని, వాళ్ళు చేసిన ఆరోపణలపై వైయస్ఆర్ సీపీ ఎంపీ వైవీ సుబ్బారెడ్డి, బీజేపీ నేత సుబ్రమణ్యం స్వామి సుప్రీంకోర్టును ఆశ్రయించారని, సుప్రీంకోర్టు ఆదేశాలతో సీబీఐ సిట్ ఏర్పాటు చేసిందని గుర్తు చేసారు. ఇందులో ఇద్దరు సీబీఐ అధికారులు ఉంటే మరో ఇద్దరు రాష్ట్ర ప్రభుత్వ అధికారులే ఉన్నారని, చివరకు లడ్డూ ప్రసాదానికి వాడే నెయ్యిలో జంతువుల కొవ్వు గానీ, గొడ్డు మాంసం కొవ్వు గానీ, పంది కొవ్వు గానీ లేదని ఎన్‌డీఆర్ఏ, ఎన్‌డీడీబీ ల్యాబ్‌లు తేల్చినా ఇంకా చంద్రబాబునాయుడు, పవన్ కల్యాణ్ లు దుష్ప్రచారాలు ఆపడం లేదని విమర్శించారు. చంద్రబాబుకు జగన్మోహన్ రెడ్డి ఫోబియా పట్టుకుందని, చివరకు నిద్రలో కూడా చంద్రబాబు, పవన్‌కళ్యాణ్‌లు జగన్మోహన్ రెడ్డి కలవరిస్తున్నారని ఎద్దేవా చేశారు. తక్కువ ధరకు నెయ్యిస్తుందానని ఆరోపిస్తున్నారు. సరే, చంద్రబాబు హయాంలో తక్కువ ధరకే నెయ్యి కొనుగోలు చేయలేదా అని నిస్సార్ అహ్మద్ ప్రశ్నించారు. చంద్రబాబు హయాంలో సరఫరా జరిగి రిజెక్ట్ చేసిన ట్యాంకర్ల నుంచి తీసుకున్న శాంపిళ్ల మీదే ప్రస్తుతం కేసు నడుస్తోందని, ఇప్పుడు ఆరోపణలు ఎదుర్కొంటున్న కంపెనీ నుంచే రూ.320, రూ.321కి సరఫరా జరిగింది వాస్తవం కాదా అంటూ నిలదీశారు. సిట్ నివేదికలో వాస్తవాలు బయటకు రావడం సిఎం చంద్రబాబునాయుడు, కూటమి నేతలకు రుచించడం లేదని, తాను ఆరోపణలు అబద్ధమని తేలడంతో మళ్లీ దుష్ప్రచారం చేస్తున్నారు. తాము చెప్పిందే సుప్రీంకోర్టు, సీబీఐ నివేదికలో రావాలన్నట్లుగా ఆరోపణలు చేయడం వారి రాజకీయ దిగజారుడు తనానికి నిదర్శనమన్నారు. కోట్లాది మంది హిందువుల మనోభావాలను దెబ్బతీసే విధంగా శ్రీవారి లడ్డూను మహాప్రసాదాన్ని తన రాజకీయ ప్రయోజనాలకు వాడుకుంటున్నాడని, జంతువుల కొవ్వు లేదని తేలడంతో లడ్డూలో కెమికల్స్ కలిశాయని మరో దుష్ప్రచారానికి దిగారని విమర్శించారు. బాత్ రూంలో కలిపే కెమికల్స్ శ్రీవారి లడ్డూలో కలిపారని చెప్పడానికి చంద్రబాబుకు నోరెలా వచ్చిందని నిస్సార్ అహ్మద్ ప్రశ్నించారు. ఇప్పటికైనా చేసిన తప్పును ఒప్పుకుని, శ్రీవెంకటేశ్వర స్వామికి క్షమాపణలు చెప్పి పాప పరిహారం చేసుకోవాలని సూచించారు. ఈ సమావేశ కార్యక్రమం లో మున్సిపల్ కౌన్సిలర్లు ప్రసాద్ బాబు, శ్రీనివాసులు, సుధాకర్, సీనియర్ నాయకులు మయూరి రఘునాథరెడ్డి, కొత్తపల్లి మహేష్, మధు, సుబ్బు, మిలిటరీ మల్లికార్జున, చెన్నకేశవ, అనిల్ కుమార్ రెడ్డి , శ్రీకాంత్, చలపతి, చరణ్, అక్కుల్ రెడ్డి, నరసింహారెడ్డి, బాలాజీ నాయక్, శంకర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు..

## శ్రీశైల బ్రహ్మోత్సవాలలో డాక్టర్ బత్తుల సంజీవరాయుడు కు సన్మానం



**పాములపాడు; ఫిబ్రవరి 10 ; రిపబ్లిక్ న్యూస్ ;--**

మహా పవిత్ర పుణ్యక్షేత్రమైన శ్రీశైలంలో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల సందర్భంగా రాుచీఖీణ డైరెక్టర్ డాక్టర్ పల్లం శెట్టి సురేష్, పశ్చిమ బెంగాల్ నుండి వచ్చిన ముఖ్యఅతిథి ఏఎస్ గుప్తా , సత్యనారాయణ రెడ్డి మొదలగు వారు బీసీల జాతీయ కార్యదర్శి మరియు జాతీయ వడ్డెర సంఘం నాయకులు డాక్టర్ బత్తుల సంజీవరాయుడు ను ఘనంగా సన్మానించారు. బత్తుల సంజీవరాయుడు గత 40 సంవత్సరముల నుండి గ్రామీణ అభివృద్ధి, సాంఘిక సంక్షేమం, శిశు సంక్షేమం , మహిళా అభివృద్ధి, పర్యావరణ పరిరక్షణ, వడ్డెర కుల సంక్షేమం, బి సి , ఎస్ సి , ఎస్ టి, మైనార్టీ సంక్షేమం , విద్యా , వైద్య, జంతు సంక్షేమం , నీటి సంరక్షణ మొదలగు రంగాలలో విశేష కృషి చేశారు . ఈ కార్యక్రమంలో ఆంధ్ర ప్రదేశ్ , కర్ణాటక , తెలంగాణ, తమిళనాడు , కేరళ, మహారాష్ట్ర మొదలగు రాష్ట్రాల భక్తులు పాల్గొన్నారు.

## బోయకొండలో క్యూఆర్ కోడ్ తో స్కానర్లు ప్రారంభం



**చౌడేపల్లి ప్రతినిధి ఫిబ్రవరి 10 రిపబ్లిక్ న్యూస్**

శక్తిక్షేత్రం బోయకొండ గంగమ్మ ఆలయంలో క్యూఆర్ కోడ్లతో స్కానర్ లను ప్రారంభించారు. మంగళవారం ఆలయ ఈవో ఉప కమిషనర్ ఏకాంబరం ఆధ్వర్యంలో జనరల్ అకౌంట్ గో సంరక్షణ అన్నదాన కార్యక్రమానికి సంబంధించిన స్కానర్లను ప్రారంభించారు. భక్తులు ఈ సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఈ సందర్భంగా ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధికార అర్చక సిబ్బంది ,బ్యాంకు అధికారులు పాల్గొన్నారు.

# ఓర్వకల్లుమండలంలో శ్రామిక హక్కులపై దాడిని తిప్పి కొట్టాలి

### సిఐటియు మండల కార్యదర్శి జి శ్రీధర్ డిమాండ్



**ఓర్వకల్లు ప్రతినిధి, ఫిబ్రవరి 10, (ప్రజా రిపబ్లిక్ న్యూస్)**

మంగళవారం రోజు ఓర్వకల్లు మండలంలోని జయరాజ్ స్టీల్ ప్లాంట్ పరిశ్రమ దగ్గర కార్మికులకు అలాగే సెక్యూరిటీ సిబ్బందికి కరపత్రాలు పంపిణీ చేయడం జరిగింది, అలాగే ఓర్వకల్ హమాలి కార్మికులకు ఫిబ్రవరి 12వ తారీకు జరగబోయే దేశవ్యాప్త సమ్మె లోపాల్గొనాలని పిలుపునివ్వడం జరిగింది,ఈ సందర్భంగా సిఐటియు మండల అధ్యక్ష కార్యదర్శులు ఎస్ షాజహాన్ జి శ్రీధర్ మండల నాయకులు వి సుధాకర్ లు మాట్లాడుతూ కార్మికుల కడుపు కొట్టే నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలని ఫిబ్రవరి 12వ తారీకు జరిగే దేశవ్యాప్త సమ్మెలో కార్మికులంతా కలిసి జయప్రదం చేయాలని లేబర్ కోడ్సఅమల్లోకి వస్తే 299 వరకు కార్మికులు పనిచేసే పరిశ్రమలను ప్రభుత్వ అనుమతి లేకుండా మూసివేసే కార్మికులను తొలగించే లే ఆఫ్ చేసే అధికారం యాజమాన్యాలకు వస్తుంది 300 మరియు ఆ పైన కార్మికులు ఉంటే కావలసిన అనుమతిని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కేవలం నోటిఫికేషన్ ద్వారా ఎంతకైనా పెంచి కార్మికుల నోట్లో మట్టి కొట్టే అధికారం వస్తుంది లీవులు పని గంటలు ఓవర్ టైం వారాంతపు సెలవులు జాతీయ పండుగ సెలవులో పని ప్రదేశంలో భద్రత ఆరోగ్య సౌకర్యాలు అమలు కాకుండా తాము అనుకున్నంతకాలం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిలిపివేసి అధికారం ఇచ్చిన లేబర్ కోడ్ స్ ను రద్దు చేయాలని వారు కోరారు తమ సమస్యలు పరిష్కారం కాకపోతే కార్మికులు ఆఖరి ఆయుధంగా ప్రయోగించే సమ్మెలు సమావేశాలు పెట్టుకునే అవకాశం కూడా ఉండదు కావున ఈ సమస్యలన్నీ పరిష్కారం కావాలంటే సమ్మె విజయవంతం చేయాలని వారు చెప్పారుఈ కార్యక్రమంలో హమాలి కార్మికులు ఎల రాజు కేశవ గోపి పురందరుడు రమేష్ బాబు అబ్దుల్లా మా భాష రమేష్ తదితరులు పాల్గొన్నారు

## అనుమతులు లేకుండా నిర్మాణాలు చట్ట విరుద్ధం - అసత్య ప్రచారం తగదు

**శ్రీనివాస నగర్‌లో అక్రమ భవనాలపై ఇప్పటికే రెండు నోటీసులు నగరపాలక కమిషనర్ పి. విశ్వనాథ్**



**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ ఫిబ్రవరి 10)**

కర్నూలు నగరంలోని శ్రీనివాస నగర్, స్టాంటన్ కాంపౌండ్ పరిధిలో సర్వే నంబర్ 123లో అనుమతులు లేకుండా చేపట్టిన భవన నిర్మాణాలను నిలిపివేయడంపై కొందరు అసత్య ప్రచారం చేయడం తగదని నగరపాలక సంస్థ కమిషనర్ పి. విశ్వనాథ్ స్పష్టం చేశారు. చట్టబద్ధమైన అనుమతులు లేకుండా నిర్మాణాలు చేపట్టడం నిబంధనలకు విరుద్ధమని పేర్కొన్నారు. గతేడాది డిసెంబర్‌లోనే అనుమతులు లేకుండా జరుగుతున్న నిర్మాణాలను నిలిపివేయాలని రెండు సార్లు నోటీసులు జారీ చేసినట్లు తెలిపారు. సంబంధిత వ్యక్తులు సరైన పత్రాలు సమర్పించి అధికారిక అనుమతులు పొందాలని సూచించినట్లు చెప్పారు. ఈ నెల 4న ఏపిడిపిఎంఎస్ వెబ్‌సైట్ ద్వారా ఆన్‌లైన్‌లో అనుమతుల కోసం దరఖాస్తు చేసుకోవాలని లిఖితపూర్వకంగా ఎండార్స్‌మెంట్ కూడా ఇచ్చినట్లు వెల్లడించారు. చట్ట నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని, ప్రజలను తప్పుదారి పట్టించే అసత్య ప్రచారాన్ని మానుకోవాలని కమిషనర్ హితవు పలికారు.



## చిప్పగిరిలో మండల స్థాయి క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం



**చిప్పగిరి, ఫిబ్రవరి, 10, (రిపబ్లిక్ న్యూస్)**

మహాశివరాత్రి పండుగ సందర్భంగా మండల కేంద్రమైన చిప్పగిరిలో చిప్పగిరి యూత్, గ్రౌండ్ బాయ్స్ ఆధ్వర్యంలో మరియు సీనియర్స్ సహకారంతో మండల స్థాయి క్రికెట్ పోటీలను ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా స్పాన్సర్లు విజయ విఠల పాఠశాల కరస్పాండెంట్స్ యూసఫ్, చంద్రమోహన్ మరియు అర్జున్ చికెన్ షాప్ కొండా పెద్దన్న, కొండా అర్జున్ లు పాల్గొని, టోర్నమెంట్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని, అంతేకాకుండా క్రీడలు ఒక వ్యాయామం వంటివిని క్రీడలు ఆడడం వల్ల మనిషి ఆరోగ్యంవంతమైన జీవనాన్ని గడపవచ్చని తెలిపారు. అనంతరం ఆర్గనైజర్లు మాట్లాడుతూ చిప్పగిరిలో నిర్వహిస్తున్న చిప్పగిరి ప్రీమియర్ లీగ్-1 క్రికెట్ టోర్నమెంట్ కు మొదటి బహుమతి రూ. 10,000 రూపాయల స్పాన్సర్షిప్ ఇచ్చిన విజయ విఠల పాఠశాల యాజమాన్యానికి మరియు రెండవ బహుమతి రూ. 5,000 రూపాయలు స్పాన్సర్షిప్ ఇచ్చిన అర్జున్ చికెన్ షాప్ యాజమాన్యానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా మొదట మండల కేంద్రంలోని ధోని లెవెన్స్ మరియు జీపీటి లెవెల్స్ తలబడ్డాయి. ఈ మ్యాచ్ లో ధోనీ లెవెన్స్ విజయం సాధించింది.

## ఆర్థిక అక్షరాస్యతతోనే సరైన ఆర్థిక నిర్ణయాలు..

**ఆర్థిక అక్షరాస్యత వారోత్సవ పోస్టర్లను ఆవిష్కరించిన - జాయింట్ కలెక్టర్ కొల్లా బత్తుల కార్తీక్**



**నంద్యాల, బ్యూరో ఫిబ్రవరి 10 (రిపబ్లిక్ న్యూస్):** భారతీయ రిజర్వ్ బ్యాంక్ (ఆర్బిఐ) ఆధ్వర్యంలో ఫిబ్రవరి 9 నుండి 13 వరకు నిర్వహిస్తున్న ఆర్థిక అక్షరాస్యత వారోత్సవం సందర్భంగా ప్రజల్లో ఆర్థిక అవగాహన పెంపొందించేందుకు రూపొందించిన అవగాహన పోస్టర్లను మంగళవారం జాయింట్ కలెక్టర్ కొల్లా బత్తుల కార్తీక్, కలెక్టరేట్ ఏవో సుభాకర్, ఎల్డిఎం రవీంద్ర కుమార్, ఆర్సేటి డైరెక్టర్ అరుణ కుమారి లతో ఏకమై ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ ప్రజలు సరైన ఆర్థిక నిర్ణయాలు తీసుకోవడంలో ఆర్థిక అక్షరాస్యత కీలక పాత్ర పోషిస్తుందని పేర్కొన్నారు. సురక్షిత బ్యాంకింగ్ విధానాలు పాటించడం, డిజిటల్ లావాదేవీలను జాగ్రత్తగా నిర్వహించడం, పొదుపు అలవాట్లు పెంపొందించుకోవడం, ఆర్థిక మోసాల నుండి రక్షణ పొందడం వంటి అంశాలపై ప్రజల్లో అవగాహన పెరగాల్సిన అవసరం ఉందన్నారు. అలాగే ఈ వారోత్సవం ద్వారా సమాజంలోని అన్ని వర్గాల ప్రజలకు బాధ్యతాయుత ఆర్థిక ప్రవర్తనపై అవగాహన కల్పించడం ప్రధాన లక్ష్యమని అధికారులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా బ్యాంకింగ్ సేవలు, బీమా, పెన్షన్ పథకాలు మరియు డిజిటల్ ఆర్థిక భద్రతపై వివిధ అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు వెల్లడించారు.

# తిరుమల లడ్డు పేరుతో హిందువుల మనోభావాలపై నీచ రాజకీయం

**చంద్రబాబు వ్యాఖ్యలు హిందూ పవిత్రతకు భంగం వైసీపీ కర్నూలు జిల్లా అధ్యక్షులు ఎస్వీ మోహన్ రెడ్డి**




**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ ఫిబ్రవరి 10)**

తిరుమల లడ్డు అంశాన్ని రాజకీయం చేయడం ద్వారా హిందువుల మనోభావాలతో చంద్రబాబు నాయుడు నీచ రాజకీయాలు చేస్తున్నారని వైసీపీ కర్నూలు జిల్లా అధ్యక్షులు ఎస్వీ మోహన్ రెడ్డి తీవ్రంగా మండిపడ్డారు. ఈ మేరకు ఆయన కర్నూలులో నిర్వహించిన సంచలన ప్రెస్‌మీట్‌లో కీలక వ్యాఖ్యలు చేశారు.

టీటీడీ బోర్డు తిరస్కరించిన బోలే బాబా డైరీకి సంబంధించిన కల్తీ నెయ్యి ట్యాంకర్లు మళ్లీ దొడ్డి దారిన తిరుమలకు ఎలా చేరుకున్నాయో చంద్రబాబు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ఆ సమయంలో ప్రభుత్వం ఎవరిది అని ప్రశ్నించారు.

తిరుమల పవిత్రతను తన రాజకీయ స్వార్థం కోసం, జగన్ పై ఉన్న వ్యక్తిగత కోపంతో చంద్రబాబు దెబ్బతీస్తున్నారని ఆరోపించారు. హిందూ ధర్మానికి అత్యంత పవిత్రమైన తిరుమలను రాజకీయ అస్త్రంగా వాడుకోవడం చంద్రబాబుకు ఈ వయసులో తగదని వ్యాఖ్యానించారు.

ముందు జంతువుల కొవ్వు, పంది కొవ్వు, ఫిష్ ఆయిల్ అంటూ, ఇప్పుడు బాత్రూం ఫినాయిల్ అంటూ దిగజారుడు మాటలు ఒక ముఖ్యమంత్రి స్థాయిలో ఉన్న వ్యక్తి మాట్లాడడం హిందువుల మనోభావాలతో ఆడుకోవడమేనని అన్నారు. ఏదో పత్రికలో వచ్చిందని చెప్పి ఇలాంటి వ్యాఖ్యలు చేయడం సరికాదన్నారు.

నిజంగా కల్తీ జరిగి ఉంటే ప్రధాని, కేంద్రంలోని బీజేపీ నేతలు, దేశవ్యాప్తంగా ఉన్న హిందూ సంఘాల పెద్దలు ఎందుకు స్పందించడం లేదని ప్రశ్నించారు. ఒక్క టీడీపీ, పవన్ కళ్యాణ్ వంటి నాయకులు మాత్రమే రాజకీయ స్వార్థం కోసం ఈ అంశాన్ని రెచ్చగొడుతున్నారని విమర్శించారు.

చంద్రబాబు నాయుడు హిందువుల మనోభావాలతో ఆటలు ఆపి, తిరుమల పవిత్రతను కాపాడేలా బాధ్యతాయుతంగా వ్యవహరించాలని ఎస్వీ మోహన్ రెడ్డి డిమాండ్ చేశారు

## ప్రధానమంత్రి జన ఔషధీ మెడికల్ షాప్ ఏర్పాటుకు రాంకో సిమెంట్స్ రూ.3 లక్షల విరాళం



**నంద్యాల, బ్యూరోఫిబ్రవరి 10 (రిపబ్లిక్ న్యూస్):** ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో నంద్యాల ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణంలో త్వరలో ప్రారంభించనున్న ప్రధానమంత్రి జన ఔషధీ మెడికల్ షాప్ ఏర్పాటు కోసం కొలిమిగుండ్లలోని రాంకో సిమెంట్స్ లిమిటెడ్ యాజమాన్యం రూ. 3 లక్షల విరాళాన్ని అందజేసినట్లు జిల్లా రెవెన్యూ అధికారి రాము నాయక్ తెలిపారు. ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా ప్రెసిడెంట్ మరియు జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి సూచన మేరకు ఈ విరాళాన్ని అందజేయడం జరిగిందని ఆయన పేర్కొన్నారు. నిరుపేదలకు అతి తక్కువ ధరకే నాణ్యమైన మందులు అందించాలనే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం దేశవ్యాప్తంగా ప్రధానమంత్రి జన ఔషధీ మెడికల్ షాపులను ఏర్పాటు చేస్తుండగా, అందులో భాగంగా నంద్యాలలో ఈ మెడికల్ షాప్‌ను రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో ప్రారంభించనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా రాంకో సిమెంట్స్ లిమిటెడ్ అసిస్టెంట్ జనరల్ మేనేజర్ కే. శోభన్ బాబు మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ సూచన మేరకు సామాజిక బాధ్యతలో భాగంగా ఈ విరాళాన్ని అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇండియన్ రెడ్ క్రాస్ జిల్లా చైర్మన్ దస్తగిరి పర్ల, కోశాధికారి నాగేశ్వరరావు, కలెక్టర్ కార్యాలయ ఏవో శుభకర్‌తో పాటు ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# కర్నూల్ జిల్లాలో డ్రోన్ పెట్రోలింగ్ ప్రారంభం

**సాంకేతికతతో నేరాల కట్టడి ప్రజల భద్రతే లక్ష్యం: ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపీఎస్**



**కర్నూలు క్రైమ్ ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ ఫిబ్రవరి 10)**

కర్నూలు జిల్లాలో శాంతి భద్రతలను మరింత పటిష్టం చేయడమే లక్ష్యంగా ఆధునిక సాంకేతికతను వినియోగిస్తూ జిల్లా వ్యాప్తంగా డ్రోన్ పెట్రోలింగ్ ప్రారంభించనున్నట్లు కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపీఎస్ తెలిపారు. మంగళవారం జిల్లా పోలీసు కార్యాలయంలో ఏపీ పోలీస్ హెడ్‌క్వార్టర్స్ (డీజీపీ కార్యాలయం) నుంచి జిల్లా పోలీసు శాఖకు కేటాయించిన మూడు నూతన డ్రోన్ కెమెరాలను ఎస్పీ ఆవిష్కరించారు. ఈ డ్రోన్లకు డే విజన్, నైట్ విజన్ సౌకర్యాలు ఉండటంతో పగలు, రాత్రి నిరంతర నిఘా సాధ్యమవుతుందని ఎస్పీ పేర్కొన్నారు. జిల్లాలో మహిళల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇస్తూ, అన్ని పోలీస్ స్టేషన్ పరిధిల్లోని కళాశాలలు, పాఠశాలల వద్ద డ్రోన్ కెమెరాలతో గట్టి నిఘా ఏర్పాటు చేసి, ఆకతాయిలను గుర్తించి కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. శక్తి టీమ్‌లతో కలిసి డ్రోన్లను వినియోగించి ఈవ్ టీజింగ్, బహిరంగ మద్యపానం, పేకాట వంటి అసాంఘిక కార్యకలాపాలను అరికట్టడంలో కీలక పాత్ర పోషిస్తాయని అన్నారు. అలాగే డ్రోన్ల ద్వారా నేరాల నియంత్రణ, చోరీల నివారణ, అసాంఘిక కార్యకలాపాలపై కఠిన పర్యవేక్షణ సాధ్యమవుతుందని వివరించారు. సిబ్బంది కొరత ఉన్న ప్రాంతాల్లో కూడా డ్రోన్ల ద్వారా సమర్థవంతమైన నిఘా కొనసాగించవచ్చని, ఉత్సవాలు, పండుగలు, వేడుకలు, భారీగా ప్రజలు తరలివచ్చే సందర్భాలు, ట్రాఫిక్ నియంత్రణ వంటి పరిస్థితుల్లో శాంతి భద్రతలను కాపాడేందుకు ఈ సాంకేతికత ఎంతో ఉపయోగపడుతుందని ఎస్పీ తెలిపారు. ప్రజల భద్రతే లక్ష్యంగా స్మార్ట్ పోలీసింగ్ దిశగా జిల్లా పోలీసు శాఖ ముందడుగు వేస్తోందని, సీసీ కెమెరాల వినియోగంతో పాటు డ్రోన్ టెక్నాలజీని సమర్థవంతంగా అమలు చేసి జిల్లాలో ప్రశాంత వాతావరణం కొనసాగించేలా గట్టి చర్యలు చేపడతామని ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపీఎస్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ బ్రాంచ్ సీఐ మధుసుధన్ రావు, సైబర్ ల్యాబ్ సీఐ మస్తాన్ వలి, ఆర్ఐ నారాయణ, సైబర్ ల్యాబ్ టెక్నికల్ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజా రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No./2023/87888
బుధవారం 11 ఫిబ్రవరి 2026

## నడకదారిలో శ్రీశైలం వచ్చే భక్తులకు ఏర్పాటు చేసిన సౌకర్యాలను పరిశీలించిన జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి





**నంద్యాల, బ్యూరో ఫిబ్రవరి 10 (రిపబ్లిక్ న్యూస్)**
మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని శ్రీశైలంలో భక్తులకు కల్పిస్తున్న ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మంగళవారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా శ్రీశైలంలోని కైలాస ద్వారం వద్ద ఉన్న నడకదారిని సందర్శించిన జిల్లా కలెక్టర్, పాదయాత్రగా శ్రీశైలం చేరుకుంటున్నభక్తులతో నేరుగా మాట్లాడి, వారికి అందుతున్న సదుపాయాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. నడకదారిలో ఏర్పాటు చేసిన సౌకర్యాలు భక్తులకు సరిపడుగా ఉన్నాయా, ఎలాంటి ఇబ్బందులు ఎదురవుతున్నాయా అనే అంశాలపై భక్తుల అభిప్రాయాలు, సూచనలు సేకరించారు. భక్తుల ఆరోగ్య భద్రత దృష్ట్యా నడకదారిలో ఏర్పాటు చేసిన మెడికల్ క్యాంపుల నిర్వహణ, వైద్య సిబ్బంది అందుబాటు, అత్యవసర సేవల అమలు తీరును జిల్లా కలెక్టర్ పరిశీలించారు. అలాగే టాయిలెట్ల శుభ్రత, శుద్ధమైన మంచినీటి సరఫరా, భోజన ఏర్పాట్లు, విశ్రాంతి కేంద్రాలు తదితర సౌకర్యాల అమలు పద్ధతులపై అధికారులను అడిగి వివరాలు తెలుసుకున్నారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా అన్ని ఏర్పాట్లు పటిష్టంగా కొనసాగించాలని, చిన్న లోపం కూడా తలెత్తకుండా అధికారులు నిరంతరం పర్యవేక్షణ చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. నడకదారిలో భక్తులు సురక్షితంగా, సౌకర్యవంతంగా ప్రయాణించి దర్శనానికి చేరుకునేలా అన్ని విభాగాలు సమన్వయంతో పనిచేయాలనిసూచించారు. మహాశివరాత్రి సందర్భంగా శ్రీశైలం వచ్చే లక్షలాది భక్తులకు ఇబ్బందులు లేకుండా, ప్రశాంత వాతావరణంలో దర్శనం కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు.

## రాష్ట్రంలో 216 పారా లీగల్ పోస్టులు మంజూరు

### గౌరవ వేతనం చెల్లింపుల కోసం రూ. 5.91 కోట్లు మంజూరు

### న్యాయశాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ వెల్లడి

**అమరావతి ఫిబ్రవరి 10 (రిపబ్లిక్ న్యూస్) :**
రాష్ట్రవ్యాప్తంగా న్యాయశాఖలో 216 పారా లీగల్ పోస్టులు మంజూరు చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిందని రాష్ట్ర న్యాయ, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ తెలిపారు. మంగళవారం అమరావతిలో విడుదల చేసిన ఒక ప్రకటనలో పారా లీగల్ పోస్టులు మంజూరు విషయాన్ని మంత్రి వెల్లడించారు. రాష్ట్రంలో ఉన్న ప్రతి పోలీస్ సర్కిల్ కి ఒక పారా లీగల్ పోస్టు ప్రకారం, మొత్తం 216 పారా లీగల్ పోస్టులు మంజూరు చేస్తూ ఉత్తర్వు లు జారీ చేయడం జరిగిందన్నారు. పిల్లల మిస్సింగ్ కేసులు, వారిపై జరిగే అఘాయిత్యాలకు సంబంధించిన కేసులలో పోలీసులకు, న్యాయసేవా సంస్థలకు సహాయకులుగా పారా లీగల్ పోస్టులలో ఉన్నవారు విధులు నిర్వహిస్తారని తెలిపారు. వీరికి రోజుకు రూ.750 రూపాయల ప్రకారం గౌరవ వేతనం చెల్లించడం జరుగుతుందన్నారు. ఈ నేపథ్యంలో గౌరవ వేతనం చెల్లించడానికి రూ.5.91 కోట్లు మొత్తాన్ని మంజూరు చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసినట్లు మంత్రి ఫరూక్ తెలిపారు.

## మహనీయుల పుట్టినరోజు పండుగను ఘనంగా ప్రభుత్వమే జరిపించాలి

### కర్నూలు జిల్లా కలెక్టర్ ని కలిసి వినతి పత్రం అందచేసిన మాదిగ జేఏసీ & జై భీమ్ కమిటీ సభ్యులు



**కర్నూలు ప్రతినిధి, ఫిబ్రవరి 10, (ప్రజా రిపబ్లిక్ న్యూస్)**
మంగళవారం రోజు మాదిగ జీూజ & జై భీమ్ కమిటీ జిల్లా కన్వీనర్ పెద్దలు సోమసుందరం నాయకత్వంలో కమిటీ సభ్యులు కలిసి ఫిబ్రవరి 14 వ తేదీన పెద్దలు దామోదరం సంజీవయ్య జయంతి అలాగే ఏప్రిల్ నెల 05 వ తేదీన జరగబోయే బాబు జగ్జీవన్ రామ్ జయంతి అలాగే ఏప్రిల్ నెల 11 తేదీన జరగబోయే పెద్దలు జ్యోతిరావ్ బా పూలే జయంతి అలాగే పెద్దలు భారత రాజ్యాంగ నిర్మాత భారతదేశానికి దశ దిశ చూపించిన మహానుభావుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి పండుగలను ప్రభుత్వ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించాలని మన కర్నూలుజిల్లా కలెక్టర్ ూా . సిరి ఊూని కలిసి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. వినతిపత్రం తీసుకున్న కలెక్టర్ ఈ మన పెద్దల పుట్టినరోజు పండుగలను గవర్నమెంట్ తరపున ఘనంగా నిర్వహిస్తామని మాట ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాదిగ జేఏసీ అండ్ జై భీమ్ ర్యాలీ కమిటీ సభ్యులు,ముప్పసానిసుధాకర్,రెడ్డిపోగు కళావతి గద్ద రాజశేఖర్ , బండారు శైలజా, ప్రభాకర్, సిద్దు, రాజు, సూర్యకుమార్, శ్రీరామ్,నరేష్ తదితరులు పాల్గొన్నారు

## శ్రీ బుగ్గ రామేశ్వరం దేవాలయం కు 30 విద్యుత్ ఎల్ఈడి లైట్లు అందించిన భక్తులు



**ఓర్వకల్ ప్రతినిధి,**
**ఫిబ్రవరి 10, (ప్రజా రిపబ్లిక్ న్యూస్)**
ఓర్వకల్ మండలం లోని కాల్వబుగ్గ శ్రీ బుగ్గ రామేశ్వర స్వామి దేవాలయమునకు మండలంలో ఉన్న కాల్వ, హుస్సేనాపురం, ఓర్వకల్ మరియు సోమయాజుల పల్లె గ్రామపంచాయతీ సర్పంచులు , మరియు వారి సిబ్బంది కలసి మహాశివరాత్రి పండుగను పురస్కరించుకొని దేవస్థానమునకు మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ గారైన మల్లెల రాజశేఖర్ గారు మరియు హుస్సేనాపురం సింగిల్ విండో అధ్యక్షుడు శ్రీ పాలకులను సుధాకర్ రెడ్డి చేతుల మీదుగా 30 విద్యుత్ దీపములను శ్రీ బుగ్గ రామేశ్వర దేవాలయ చైర్మన్ గారైన శ్రీ కె నారాయణ కి ఉప మండల అభివృద్ధి అధికారి ఓర్వకల్ వారి ఆధ్వర్యంలో పంచాయతీ కార్యదర్శులు అందచేయడమైనది.

## మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల ఏర్పాట్లపై క్షుణ్ణ పరిశీలన

### శ్రీశైలం దేవస్థానంలో భక్తుల సౌకర్యాలపై ప్రత్యేక దృష్టి -జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ ఆదేశాలు





**నంద్యాల బ్యూరో ఫిబ్రవరి 10 (రిపబ్లిక్ న్యూస్)**
మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలను పురస్కరించుకొని శ్రీశైల భ్రమరాంబిక మల్లికార్జున స్వామి దేవస్థానానికి విచ్చేయు లక్షలాది భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా సమగ్ర ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి, జిల్లా ఎస్పీ సునీల్ షోరాన్ అధికారులను ఆదేశించారు. మంగళవారం శ్రీశైలం దేవస్థానంలో భక్తులకు కల్పిస్తున్న ఏర్పాట్లను జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ కలిసి క్షుణ్ణంగా పరిశీలించారు. దేవస్థానం ప్రారంభ ద్వారం నుండి భక్తుల క్యూ లైన్లు, క్యూ లైన్లలో ఏర్పాటు చేసిన త్రాగునీరు, అల్పాహార పంపిణీ కేంద్రాలు, శానిటేషన్ ఏర్పాట్లు తదితర అంశాలను చివరి వరకు పరిశీలించి, మరింత మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు అధికారులకు పలు సూచనలు చేశారు. శివ స్వాములు విశ్రాంతి తీసుకునే చంద్రావతి కళ్యాణ మండపాన్ని సందర్శించి అక్కడ కల్పించిన సదుపాయాలపై భక్తులను అడిగి తెలుసుకున్నారు. అలాగే గుడి వెలుపల ఉన్న క్యూ లైన్ల నుండి అమ్మవారి దర్శనం అనంతరం నిష్క్రమణ వరకు ఏర్పాటైన మార్గాలను తనిఖీ చేసి, భక్తుల సౌకర్యార్థం ఏర్పాటు చేసిన అల్పాహారం, త్రాగునీరు, పారిశుధ్య ఏర్పాట్లపై ప్రత్యేక దృష్టి సారించారు. భద్రత పరంగా ఎలాంటి లోపాలు తలెత్తకుండా ప్రతి భక్తుడిని క్షుణ్ణంగా తనిఖీ చేయాలని, ప్రధాన ద్వారం నుండి దర్శనం అనంతరం నిష్క్రమణ మార్గాల వద్ద డోర్ ఫ్రేమ్ మెటల్ డిటెక్టర్లు (డి ఎఫ్ ఎం డి లు) ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. విధి నిర్వహణలో ఉన్న సిబ్బంది నిరంతరం అప్రమత్తంగా ఉండి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఏదైనా సమస్య తలెత్తిన వెంటనే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకురావాలని సిబ్బందికి తెలిపారు. మహాశివరాత్రి పర్వదినాన భారీగా భక్తులు తరలివస్తున్న నేపథ్యంలో అదనంగా చేపట్టిన ఏర్పాట్లను కూడా కలెక్టర్, ఎస్పీ పరిశీలించి అవసరమైన మార్గనిర్దేశం చేశారు. భక్తులు పోలీసు అధికారుల సూచనలను పాటిస్తూ తమ వాహనాలను ఇతరులకు ఆటంకం కలగకుండా నిర్ణీత పార్కింగ్ ప్రాంతాల్లో పార్కింగ్ చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన కార్యనిర్వహణాధికారి శ్రీనివాసులు, దేవస్థాన అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## మహిళల ఆర్థిక అభివృద్ధికి రుణాలు పంపిణీ... చైర్పర్సన్ నాగిని రవి సింగారెడ్డి..




**నంద్యాల, ఫిబ్రవరి 10, (రిపబ్లిక్ న్యూస్):**
పట్టణంలోని శిల్పా సేవ సమితి నందు వడ్డీ లేని రుణాల పంపిణీ కార్యక్రమాన్ని మంగళవారం నంద్యాల నియోజకవర్గంలోని 140 మంది మహిళలకు దాదాపు 23 లక్షల రూపాయల రుణాలను పంపిణీ చేయడం ద్వారా, మహిళలకు ఒకేసారి ఆర్థిక ప్రయోజనం చేకూరనుంది. నాగిని రవి సింగారెడ్డి రెడ్డి మాట్లాడుతూ రాజకీయాలకు అతీతంగా గెలుపు ఓటములకు సమానంగా మహిళలకు రుణాలను పంపిణీ చేయడం జరుగుతుందని అదేవిధంగా మహిళాలు తమ వ్యాపార కార్యకలాపాలను విస్తరించుకోవడానికి, ఆర్థికంగా స్థిరపడటానికి ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. ఈ విధంగా ఎక్కువ వడ్డీ భారం లేకుండా రుణాలను అందించడం ద్వారా గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లోని మహిళా సాధికారతకు బలమైన మద్దతు లభించినట్లు అవుతుంది. ఈ కార్యక్రమం ద్వారా నంద్యాల నియోజకవర్గంలోని మహిళలకు కొత్త ఉత్సాహం లభించి, ఆర్థిక ప్రగతి వైపు పయనించడానికి అవకాశం ఏర్పడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో బ్యాంక్ డైరెక్టర్ పూర్ణమ్మ, బ్యాంక్ మేనేజర్ హరి లీల, సేవా సమితి సభ్యులు లక్ష్మీనారాయణ, సహదేవుడు, బ్యాంక్ సిబ్బంది,మహిళలు పాల్గొన్నారు.

## జయరాం రెడ్డి కుటుంబాన్ని పరామర్శించిన శిల్పాచారిటీస్ చైర్మన్ నాగిని రవి సింగారెడ్డి




**నంద్యాల, ఫిబ్రవరి 10, (రిపబ్లిక్ న్యూస్):** మాజీ ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి పర్సనల్ గన్మెన్ జయరాం రెడ్డి మాతృమూర్తి మంగళవారం ఉదయం చాబోలు గ్రామంలో స్వర్గస్తులైనారు వారి కుటుంబాన్ని మాజీ శాసనసభ్యులు శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి సతీమణి శిల్పా చారిటీస్ చైర్మన్ నాగిని రవి సింగారెడ్డి వారి కుటుంబాన్ని పరామర్శించి అండగా ఉంటానని హామి ఇచ్చారు.

## జర్నలిస్ట్ చెన్న కేశవులు కుటుంబానికి రూ.10 లక్షల ఆర్థిక సహాయం

### పోలీస్ దాడిలో మృతి చెందిన జర్నలిస్టు కుటుంబానికి మంత్రి ఫరూక్ చొరవతో సహకారం

### -కృతజ్ఞతలు తెలిపిన కుటుంబ సభ్యులు

**నంద్యాల, ఫిబ్రవరి 10, (రిపబ్లిక్ న్యూస్):**
పట్టణంలోని ఎన్జీఓ కాలనీకి చెందిన జర్నలిస్ట్ చెన్న కేశవులు 2021 సంవత్సరంలో నంద్యాలకు చెందిన పోలీస్ కానిస్టేబుల్ బొడ్డుబోయిన వెంకట సుబ్బయ్య చేసిన దాడి కారణంగా తీవ్రంగా గాయపడి ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందారు. జర్నలిస్ట్ చెన్న కేశవులు కుటుంబానికి ప్రభుత్వం నుంచి ఆర్థిక సహాయం అందించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని పలుమార్లు కోరారు. మంత్రి ఎన్ఎండి ఫరూక్ ప్రయత్నాల ఫలితంగా, రాష్ట్ర ప్రభుత్వం చెన్న కేశవులు భార్య కలైవని కృష్ణన్ కు రూ.10 లక్షల ఆర్థిక సహాయం అందించేందుకు ఉత్తర్వులు జారీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా జర్నలిస్టుల పక్షాన నిలబడి న్యాయం జరిగేలా చొరవ చూపిన మంత్రి ఎన్.ఎం.డి.ఫరూక్ కి జర్నలిస్ట్ సంఘాల నాయకులు, జర్నలిస్టు సోదరులు చెన్న కేశవులు కుటుంబ సభ్యులు హృదయపూర్వకంగా ధన్యవాదాలు తెలియజేశారు.


GOVERNMENT OF ANDHRA PRADESH
ABSTRACT

Revenue Department – Budget Estimates 2025-26 - NHRC Case No.1348/1-11-2021 – Nandyal District – Late Sri Sirangi Chennakeshavulu, who was killed on 08.08.2021 by a police constable Sri Bodduboyina Venkata Subbaiah and his brother at NGO Colony, Nandyal Town, Nandyal District (erstwhile Kurnool District) – payment of Compensation of Rs.10.00 lakh to the NOK of the deceased –Administrative Sanction -Accorderd– Orders – Issued.

REVENUE (BUDGET & GENERAL) DEPARTMENT

G.O.RT.No. 212 Dated: 09-02-2026

Read the following:-

1. From the CCLA&Spl.CS, A.P. Letter No. REV02-39038/5/2023-Co-Ordination II SEC-CCLA, dated:28-6-2025.
2. G.O. Rt. No. 2588, Finance (FMU-REV) Department, dated: 13.10.2025 received vide U.O. Note No.2899097/2025-BUDG-GEN, DATED:15-7-2025 of General Administration (SC.I) Department.

*****

ORDER:

In the reference 1st read above, the Chief Commissioner of Land Administration while furnishing the proposals received from the District Collector, Nandyal District, requested to issue revised orders for mapping the Head of Account:2053-00-093-00-03-500-501 to comply the recommendations of National Human Rights Commission in Case.No.1348/1-11-2021.

2. In the reference 2nd read above, the Finance Department has issued Budget Release Order based on the proposal of the CCLA, for an amount of Rs.10,00,000/- (Rupees Ten Lakhs only) as additional funds for the purpose of payment of compensation to Sri Krishnan Kalaivani Wife of Sri ChennaKeshavulu, a journalist who was killed by Police Constable Sri Bodduboyina Venkata Subbaiah and his brother at NGO Colony, Nandyal in relaxation of treasury control and quarterly regulation orders pending provision of funds by obtaining supplementary grants at an appropriate time during the Current Financial Year 2025-2026.

3. Government after careful examination, hereby accord Administrative sanction for an amount of Rs.10,00,000/- (Rupees Ten Lakhs only) to the Chief Commissioner of Land Administration, A.P., Mangalagiri as additional funds for the purpose of payment of compensation to Smt. Krishnan Kalaivani W/o of Late Sri Sirangi ChennaKeshavulu, journalist, NGOs Colony, Nandyal (Town & Mandal), who was killed by a Police Constable Sri Bodduboyina Venkata Subbaiah and his brother at NGO Colony, Nandyal under the Head of





## సేవాలాల్ జయంతి వేడుకల కోసం ఏర్పాట్లు చేపట్టాలి

### జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ సూచన

**అనంతపురం ( గుత్తి ), ఫిబ్రవరి 10,(రిపబ్లిక్ న్యూస్):**
శ్రీ సేవాలాల్ మహరాజ్ జయంతి వేడుకల కోసం పకడ్బందీగా అన్ని ఏర్పాట్లు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం గుత్తి మండలం సేవాగఢ్ లోని సేవాలాల్ మహరాజ్ ఆలయం పక్కనున్న సమావేశ హాల్ లో ఈనెల 13, 14, 15వ తేదీలలో నిర్వహించే శ్రీ సేవాలాల్ మహరాజ్ జయంతి వేడుకలకు సంబంధించిన ఏర్పాట్లపై సంబంధిత శాఖల అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు.

**పోలీస్ బందోబస్తు ఏర్పాటు పక్కాగా ఉండాలి**
ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సేవాలాల్ మహరాజ్ జయంతి వేడుకల కోసం పోలీస్ బందోబస్తు ఏర్పాటు పక్కాగా ఉండాలని, ఎంట్రీ, ఎగ్జిట్ జాగ్రత్తగా చూసుకోవాలని, ఆర్డీఓ, డిఎస్పీ సమన్వయం చేసుకుని ఏర్పాట్లు చేపట్టాలన్నారు. శానిటేషన్ కోసం అవసరమైన సిబ్బందిని నియమించాలని, ఇబ్బంది లేకుండా శానిటేషన్ చేపట్టడంపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. ట్రస్ట్ వారితో సమన్వయం చేసుకుని తాగునీరు అందించాలన్నారు. కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయాలని, సిసిటివి కెమెరాలను ఏర్పాటు చేసుకుని మానిటర్ చేయాలన్నారు. అన్ని శాఖల అధికారులు సమన్వయం చేసుకోవాలని, జయంతి వేడుకలను విజయవంతం చేయాలని ఆదేశించారు. అనంతరం శ్రీ జగదాంబ మాత దేవాలయాన్ని జిల్లా కలెక్టర్ సందర్శించి ప్రత్యేక పూజలు చేశారు.


**ఉన్నతాధికారులు, అధికారులు, సిబ్బంది**
ఈ సమావేశంలో ట్రైనీ ఐపీఎస్ అశ్వీన్ మనిదీప్, గుంతకల్లు ఆర్డీఓ ఏబీవీఎస్బి శ్రీనివాస్, శ్రీ సేవాలాల్ మహరాజ్ ట్రస్ట్ అధ్యక్షుడు కేశవనాయక్, ట్రస్ట్ నుంచి అశ్వత్థనాయక్, డిటిడబ్ల్యుఓ శ్రీనివాసరావు, డీఎల్డిఓ విజయలక్ష్మి, సేవాగఢ్ సర్పంచ్ వెంకటేష్, గుంతకల్లు మున్సిపల్ కమిషనర్ జబ్బర్ మియా, ఐ.అండ్.పీఆర్ డిఐపిఆర్ఓ ఏ.బాలకొండయ్య, ఎక్సైజ్ ఎస్ఐ పి.గోపాల్, సిబ్బంది, ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.





# భోజనం గ్రామ యువకుడికి డాక్టరేట్

### వ్యవసాయ శాస్త్రంలో పీహెచ్డీ సాధించిన రైతు బిడ్డ





**బండి ఆత్మకూరు, ఫిబ్రవరి 10,( రిపబ్లిక్ న్యూస్):-** బండి ఆత్మకూరు మండలంలోని భోజనం గ్రామానికి చెందిన కోరబోయిన యేసన్న , జీవమ్మ దంపతుల కుమారుడు విజయ్ కుమార్ వ్యవసాయ శాస్త్రంలో పీహెచ్డీ పూర్తి చేసి డాక్టరేట్ సాధించారు. ఆయన ఈ ఘనత సాధించి గ్రామీణ యువతకు ఆదర్శంగా నిలిచారు. రెక్కాడితే కానీ డొక్కాడని నిరుపేద రైతు కుటుంబానికి చెందిన విజయ్ కుమార్ తల్లిదండ్రులు వారి పిల్లలకు ఇలాంటి పరిస్థితి రాకూడదనే ఉద్దేశంతో మంచి ఉన్నత చదువులు చదివించారు. ఈ క్రమంలో విజయ్ కుమార్ తమ తల్లిదండ్రులు నమ్మకాన్ని ఏమాత్రం వమ్ము చేయకుండా వ్యవసాయంపై ఉన్న మక్కువతో ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం నుండి ప్లాంట్ బ్రీడింగ్ విభాగంలో పీహెచ్డీ పూర్తి చేశారు. ఈనెల తొమ్మిదిన నిర్వహించిన విశ్వవిద్యాలయ కాన్వకేషన్ కార్యక్రమంలో ఆయనకు పిహెచ్డి పట్టా ప్రధానం చేశారు. దీంతో అక్కడే ఉన్న ఆయన తల్లిదండ్రుల ఆనందానికి అవధులు లేకుండా పోయాయి. తమ కళ్ళముందే తమ కుమారుడు పెద్ద పెద్ద మేధావుల నుంచి డాక్టరేట్ పట్టా పొందడం ఆనందదాయకంగా ఉందని వారు సంతోషం వ్యక్తం చేశారు. తన డాక్టరేట్ పరిశోధనను అంతర్జాతీయ ఖ్యాతి గాంచిన ఇక్రిసాట్ (ఇంటర్నేషనల్ క్రాప్స్ రీసెర్చ్ ఇనిస్ట్యూట్ ఫర్ ది సెమిడ్ ట్రాఫిక్స్)పటాన్ చెరువు హైదరాబాదులో నిర్వహించారు. ఈ పరిశోధన ముత్యాల సజ్జ (పేర్లు మిల్లెట్) హైబ్రిడ్ అభివృద్ధిపై సాగిందనీ విజయ్ కుమార్ తెలిపారు. ఇక్రిసాట్ సంస్థ ప్రపంచవ్యాప్తంగా ఎండ ప్రాంతాల్లో నివసించే పేద రైతుల ఆదాయం పెంపు వారి జీవన ప్రమాణాల మెరుగుదలే లక్ష్యంగా వ్యవసాయ పరిశోధనలు నిర్వహిస్తోందన్నారు. ఇలాంటి సంస్థలు తాను చేసిన పరిశోధన భవిష్యత్తులో పొడి భూముల్లో సాగు చేసే రైతులకు ఎంతో ఉపయోగకరంగా నిలువనుందనీ వివరించారు. కాగా ఆయన అంతకుముందు ప్రతిష్టాత్మక పంజాబ్ అగ్రికల్చర్ యూనివర్సిటీ లూథియానా నుండి మాస్టర్స్ డిగ్రీ పూర్తి చేసి సోయాబీన్ పంట రోగాలపై పరిశోధన చేశారు. అలాగే మహానంది వ్యవసాయ కళాశాల నుంచి అండర్ గ్రాడ్యుయేషన్ పూర్తి చేశారు. పేద రైతు కుటుంబం నుంచి వచ్చిన విజయ్ కుమార్ అంతర్జాతీయ స్థాయిలో పరిశోధన చేసిన స్థాయికి చేరుకోవడం గ్రామీణ ప్రాంత యువతకు స్ఫూర్తిదాయకంగా నిల్వనున్నారని విద్యావేత్తలు, మేధావులు అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా ఆయనకు స్థానిక గ్రామ ప్రజలతోపాటు మండల ప్రజలు, ప్రజాప్రతినిధులు విద్యావేత్తలు అభినందనలు తెలియజేశారు.

# ఆందోల్ లో పోలింగ్ కేంద్రాలు పరిశీలించిన డి.ఎస్.పి బృందం

### అందోల్ జోగిపేట మున్సిపల్ ఎన్నికల పోలింగ్ బూత్లను పర్యవేక్షించిన పోలీస్ అధికారులు




**ఆందోల్ ప్రతినిధి ఫిబ్రవరి 10( రిపబ్లిక్ న్యూస్)** ఆందోల్ జోగిపేట మున్సిపల్ ఎన్నికల్లో రేపు ఉదయం 7 గంటల నుంచి పోలింగ్ ప్రారంభమయ్యే పోలింగ్ బూతుల ను తన బృందంతో పర్యవేక్షించి న సంగారెడ్డి జిల్లా డిఎస్పి బృందం డిఎస్పి నరేందర్ మాట్లాడుతూ ఆందోల్ జోగిపేట మున్సిపల్ ఎన్నికల జరుగుతున్న సందర్భంలో ప్రతి ఒక్కరు ప్రశాంత వాతావరణంలో ఏ లాంటి గొడవలకు పోకుండా ఎవరి పార్టీ నాయకులు వాళ్ళ ప్రశాంతంగా ఎవరికీ ఇబ్బంది కలగకుండా ఎలక్షన్ ఆఫీసర్లకు అందరూ సహకరిస్తూ పోలీసులకు సహకరిస్తూ రిటర్నింగ్ అధికారులకు సహకరిస్తూ ప్రశాంతమైన వాతావరణంలో ఎన్నికలు జరిగేలా అందరూ ప్రశాంతంగా మీ అమూల్యమైన ఓటును స్వచ్ఛందంగా వినియోగించుకోవాలని సమయాన్ని కులంగా అందరూ ఓటు హక్కును వినియోగించుకోవాలని ప్రజలను ఉద్దేశించి మాట్లాడడం జరిగింది

# వికసిత్ భారత్ లక్ష్యంగా కేంద్ర బడ్జెట్ -కర్నూల్ఎంపీ బస్తిపాటి నాగరాజు



**ఓర్వకల్ ప్రతినిధి, ఫిబ్రవరి 10, (ప్రజా రిపబ్లిక్ న్యూస్)** వికసిత భారత్ లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం 2026-27 బడ్జెట్ ప్రవేశపెట్టిందని కర్నూల్ ఎంపీ బస్తిపాటి నాగరాజు అన్నారు.. పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలలో భాగంగా బడ్జెట్ పై ధన్యవాద తీర్మానంలో ఆయన మాట్లాడారు. 2026-27 ఆర్థిక సంవత్సరానికి ముందు చూపుతో మరియు ఆర్థిక క్రమశిక్షణ తో కూడిన కేంద్ర బడ్జెట్ ను సమర్పించిన కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మాల సీతారామన్ కు ధన్యవాదాలు తెలియజేస్తున్నానన్నారు.. ప్రవేశ పెట్టిన బడ్జెట్ లో ప్రధాన మంత్రి దూరదృష్టి స్పష్టంగా కనిపిస్తుందని ప్రశంసించారు..బడ్జెట్ పై ప్రతిపక్షాలు చేస్తున్న విమర్శలు సరికాదని, బడ్జెట్ లో మేకిన్ ఇండియా కు పెద్ద పీఠ వేశారన్నారు.. ఆర్థిక వృద్ధిని వేగవంతం చేయడం, ప్రజల సామరత్యాన్ని పెంపోందించడం, సమగ్ర అభివృద్ధిని నిర్దారించడం అనే అంశాలతో బడ్జెట్ రూపబడిందన్నారు..బడ్జెట్ లో ప్రధానంగా మౌలిక వసతులు మరియు ఆధారిత వృద్ధికి ప్రభుత్వం యొక్క కట్టుబాటు ను చూపించిందన్నారు..రాష్ట్రానికి సంబంధించిన పోలవరం, అమరావతి నిర్మాణాలకు బడ్జెట్ లో అధిక నిధులు కేటాయించినందుకు కృతజ్ఞతలు తెలిపారు..ఇక బడ్జెట్ లో రోడ్డు రవాణా మరియు రహదారుల శాఖ కు అధికంగా నిధులు కేటాయించిన నేపథ్యంలో కర్నూలు టూ బళ్ళారి జాతీయి రహదారి ని నిర్మించాలని కోరారు...అలాగే పూర్వోదయ పథకం కింద ఓర్వకల్లు ఇండస్ట్రీరియల్ హబ్ లో ఇంటిగ్రేటెడ్ స్టీల్ హబ్ ను ఏర్పాటు చేయడంతో పాటు, మంత్రాలయం కి రైల్వే లైన్ వేయాలని ఎంపీ కోరారు.

# రోటరీ హై స్కూల్ యాజమాన్యం నిర్లక్ష్యం

### రోటరీ స్కూల్లో ఆస్పత్రి పాలైన విద్యార్థికి 10 లక్షలు ఇవ్వాలి- పి డి ఎస్ యు డిమాండ్








**గుంతకల్ ఫిబ్రవరి 10 (రిపబ్లిక్ న్యూస్)** అనంతపురం జిల్లా గుంతకల్లు పట్టణంలోని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో రోటరీ స్కూల్ ఎదుట ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పిడిఎస్ యు నియోజకవర్గం కార్యదర్శి వినోద్ మాట్లాడుతూ.గుంతకల్ పట్టణంలో రోట్రీరీ హై స్కూల్ నందు నిన్నటి రోజున ఉదయం 11 గంటల సమయంలో విద్యార్థుల క్లాస్ రూమ్ నందు విక్రం, హర్ష శ్రీ వర్ధన్ మిగతా పిల్లలందరూ కూడా ఆడుకునే టైంలో పిల్లల దగ్గర వాగ్వాధం వచ్చి పిల్లలందరూ కూడా కొట్టుకోవడం జరిగింది.కొట్టుకునే సమయంలో విక్రమ్ అనే విద్యార్థి హర్ష శ్రీ వర్ధన్ ను ఎత్తి నెలకు కొట్టడం జరిగింది.పిల్లలు గొడవ పడుతూ ఉన్న రోట్రీరీ హై స్కూల్ యాజమాన్యం నిద్రపోతూ పిల్లల పట్ల ఇంత నిర్లక్ష్యం వహిస్తున్నటువంటి హై స్కూల్ పైన అదేవిధంగా గుంతకల్ పట్టణంలో కార్పొరేట్ ప్రైవేట్ హైస్కూల్లో కూడా విచ్చలవిడిగా ఫీజులు వసూలు చేస్తూ విద్యార్థులను కొట్టడం ఇష్టానుసారంగా జరుగుతుందని ఇప్పటికైనా విద్యాశాఖ అధికారులు రెండు కళ్ళు తేర్చుకొని ప్రైవేట్ కార్పొరేట్ కళాశాల పైన కళ్ళు తెరిచి చూసి చర్యలు తీసుకోవాలని,లేదంటే పి డి ఎస్ యు పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని ఈ సందర్భంగా హెచ్చరించారు.

# శివ స్వాములకు అన్నదాన వితరణ చేసిన ఎస్సై అశోక్



**అవుకు ఫిబ్రవరి 10 రిపబ్లిక్ (న్యూస్)**నంద్యాల జిల్లా అవుకు మండలం రామాపురం గ్రామంలో శివమాల ధరించిన శివ స్వాములకు, గ్రామ ప్రజలకు ఎస్సై జి. అశోక్ మంగళవారం అన్నదాన వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఎస్సై అశోక్ స్వయంగా హాజరై తన సిబ్బందితో కలిసి భక్తులకు, మాలాధారణ చేసిన శివ స్వాములకు భోజనం వడ్డించారు. భక్తిశ్రద్ధలతో నిర్వహించిన ఈ అన్నదాన వితరణ కార్యక్రమంలో దాదాపు 200 మందికి పైగా భక్తులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా గ్రామస్తులు ఎస్సై అశోక్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

# మహిళలు, విద్యార్థినుల రక్షణే ధ్యేయం..

### జిల్లా వ్యాప్తంగా 'శక్తి' బృందాల అవగాహన కార్యక్రమాలు..







**అన్నమయ్య ఫిబ్రవరి 10 - (రిపబ్లిక్ న్యూస్ ) -** అన్నమయ్య జిల్లాలో పోలీసు యంత్రాంగం మహిళల భద్రతకు పెద్దపీట వేస్తోంది. జిల్లా ఎస్పీ ధీరజ్ కునుబిల్లి ఐపీఎస్ ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా 'శక్తి' బృందాలు ముమ్మరంగా అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. ప్రజలు, ముఖ్యంగా విద్యార్థినులే లక్ష్యంగా సాగిన ఈ కార్యక్రమాల్లో ప్రస్తుత సమాజంలో పొంచి ఉన్న ముప్పుల పట్ల అప్రమత్తం చేశారు. ఇటీవల కాలంలో పెరిగిపోతున్న 'డిజిటల్ అరెస్ట్' మోసాల పట్ల ప్రజలు భయపడకూడదని, అపరిచిత వ్యక్తుల నుండి వచ్చే వీడియో కాల్స్, లింకుల పట్ల జాగ్రత్తగా ఉండాలని అవగాహన కల్పించారు. సైబర్ మోసానికి గురైతే వెంటనే 1930 నంబర్‌కు ఫిర్యాదు చేయాలని సూచించారు. ఆపదలో ఉన్న మహిళలకు 'శక్తి యాప్' ఒక కవచంలా పనిచేస్తుందని, ప్రతి ఒక్కరూ తమ మొబైల్‌లో ఈ యాప్‌ను ఇన్‌స్టాల్ చేసుకోవాలని దాని పనితీరును వివరించారు. మైనర్ బాలికలపై జరుగుతున్న అకృత్యాలను అరికట్టేందుకు ఉన్న పోక్సో చట్టంపై అవగాహన కల్పించారు. బాల్య వివాహాల వల్ల కలిగే అనర్థాలను వివరిస్తూ, అటువంటి ఘటనలు జరిగితే పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు. పాఠశాల విద్యార్థినులకు చిన్న వయసులోనే ఆపదను గుర్తించేలా 'గుడ్ టచ్ మరియు బ్యాడ్ టచ్' పట్ల స్పష్టమైన అవగాహన కల్పించారు. ప్రయాణాల్లో హెల్మెట్ ధరించడం ప్రాణరక్షణకు ఎంత ముఖ్యమో వివరిస్తూ, ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని యువతకు హితవు పలికారు. ఈ సందర్భంగా శక్తి బృందాల సభ్యులు మాట్లాడుతూ మహిళలపై జరుగుతున్న వేధింపులు (ఈవ్ టీజింగ్), సోషల్ మీడియా మోసాల పట్ల బాధితులు ధైర్యంగా ముందుకు వచ్చి పోలీసులను ఆశ్రయించాలని కోరారు..

# ఉర్దూ ప్రాథమిక పాఠశాల సమస్యలను మంత్రి ఫరూక్ దృష్టికి తీసుకువెళ్తాను

## -ఎన్.ఎం.డి.ఫిరోజ్





**నంద్యాల, ఫిబ్రవరి 10, (రిపబ్లిక్ న్యూస్):** నంద్యాల నియోజకవర్గంలోని యాళ్లూరు గ్రామంలోని ప్రభుత్వ ఉర్దూ ప్రాథమిక పాఠశాలలో వసతుల లేమి కారణంగా విద్యార్థులు, ఉపాధ్యాయులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని మైనారిటీ సోదరులు చేసిన విజ్ఞప్తి మేరకు, తెలుగుదేశం పార్టీ నంద్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్.ఎం.డి.ఫిరోజ్ స్వయంగా పాఠశాలకు చేరుకొని పరిస్థితిని పరిశీలించారు. ఈ సందర్భంగా పాఠశాలలో ఉన్న సమస్యలను అక్కడి స్థానికులు, తల్లిదండ్రుల నుంచి తెలుసుకున్న ఫిరోజ్, విషయాన్ని వెంటనే మంత్రి ఎన్.ఎం.డి. ఫరూక్ దృష్టికి తీసుకువెళ్లి త్వరితగతిన పరిష్కారం చూపిస్తామని హామీ ఇచ్చారు.

# ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు బహుమతులు



**నంద్యాల, ఫిబ్రవరి 10, (రిపబ్లిక్ న్యూస్):** పట్టణ భీమవరం రోడ్డులోని ఆల్ ఫుర్ ఖాన్ ఈద్గా ప్రాంగణంలో ఉన్న మదరసలో మంగళవారం ఉత్తమ ప్రతిభ కనబర్చిన ఇస్లామిక్ విద్యార్థులకు నిర్వహించిన బహుమతుల ప్రధాన కార్యక్రమానికి ముఖ్య అతిధిగా తెలుగుదేశం పార్టీ నంద్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్.ఎం.డి.ఫిరోజ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎన్.ఎం.డి. ఫిరోజ్ మాట్లాడుతూ ఈ మదరసలో విద్యను అభ్యసించిన అనేక మంది విద్యార్థులు ఉన్నత చదువులు పూర్తి చేసి సమాజంలో మంచి స్థాయికి చేరి ఆదర్శంగా నిలిచారని తెలిపారు. ఈ మదరస అధ్యాపకులు ధార్మిక విద్యతో పాటు ఆధునిక విద్యను కూడా అందిస్తూ విద్యార్థులను క్రమశిక్షణతో తీర్చిదిద్దుతున్నారని ప్రశంసించారు. అనంతరం ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు బహుమతులు అందజేసి, రాబోయే రంజాన్ మాసంలో ఇస్లామిక్ నియమాలను పాటిస్తూ మరింత ప్రావీణ్యం సాధించాలని ఆకాంక్షిస్తూ వారికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ మనియర్ ఖలీల్ అహ్మద్, డా. ఇంతియాజ్ అహ్మద్, రఫీ అహ్మద్, ఇద్రిస్ మౌలాన, హాదీ హాఫిజ్ సహాబ్, అబ్దుల్ అబ్దుల్ వహీద్, సలీం హాఫిజ్, మౌలాన రహమతుల్లా,ఈద్గా కమిటీ సభ్యులు, మదరస విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# కళ్యాణ మండపం నిర్మాణానికి భారీ విరాళం

**డా. పల్లె చంద్రశేఖర్ రెడ్డి ఎమ్. ఏ., ఎమ్.కామ్., ఎమ్.డి.(హెచ్), ఎమ్. ఫిల్., పి హెచ్. డి.**



**అనంతపురం సంక్షేమం, ఫిబ్రవరి 10,(రిపబ్లిక్ న్యూస్):**
రెడ్డి సంఘం తరపున,అందరి కలైన రెడ్డి కళ్యాణ మండపం నిర్మాణానికి డా. పల్లె చంద్రశేఖర్ రెడ్డి ఎమ్. ఏ., ఎమ్.కామ్., ఎమ్.డి.(హెచ్), ఎమ్. ఫిల్., పి హెచ్. డి.ప్రఖ్యాత కామర్స్ లెక్చరర్, ప్రభుత్వ డిగ్రీ కళాశాల అనంతపురం రిటైర్డ్ ప్రిన్సిపాల్, అధ్యక్షులు, స్వచ్ఛందంగా మునుపే రూ. 1 లక్ష, మంగళవారం మరో రూ.1 లక్ష రూపాయలు మొత్తం రూ.2 లక్షల రూపాయలు విరాళంగా అందించారు.

**భవిష్యత్ తరాలకు శాశ్వతంగా నిలుస్తుంది**
రెడ్డి సంఘం తరపున వారికి మనసారా, హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. వారి ఈ ఉదార సహకారం కేవలం ఇటుకలు, సిమెంటుకే కాదు,మన ఆశయాలకు అండగా, మన ఐక్యతకు ప్రతీకగా మన భవిష్యత్ తరాలకు ఒక శాశ్వత స్ఫూర్తిగా నిలుస్తుందన్నారు.

**సమాజ సేవలో కూడా ప్రతి రెడ్డి వెలిగే దీపం**
విద్యారంగంలో తమ జీవితాన్ని అంకితం చేసి,అనేక మంది రెడ్డి విద్యార్థులకు ఉచిత స్కాలర్‌షిప్‌లు,ఉచితంగా పుస్తకాలు, పేద విద్యార్థుల చదువుకు పూర్తి స్పాన్సర్‌గా నిలిచి తరతరాల విద్యార్థులకు మార్గదర్శకులుగా నిలిచిన వారి సేవాభావం,ఇప్పుడు సమాజ సేవలో కూడా
ప్రతి రెడ్డి హృదయంలో వెలిగే దీపంలా మారి,ఇంకెన్నో మందిని ఈ మహత్తర కార్యంలో భాగస్వాములుగా నిలబెట్టే శక్తిని ఇస్తుందని రెడ్డి సంఘం గర్వంతో విశ్వసిస్తోందన్నారు.ఇలాంటి మహానుభావుల ఉదార సహకారంతోనే రెడ్డి కళ్యాణ మండపం అనే మహాస్వప్నం నిజమయ్యే దిశగా ముందుకు సాగుతోందన్నారు.

# రోడ్డు ప్రమాద బాధితునికి భారీ ఆర్థిక సాయం

**అండగా .. స్టేటస్ వీక్షకులు -కాపాడిన సుమన్ టీవీ రిపోర్టర్ వన్నూరు మొబైల్ స్టేటస్**

**బాధితుని ఫోన్ పే కు ఒక లక్ష 17 వేల రూపాయలు -"శభాష్ " సుమన్ టీవీ రిపోర్టర్ వన్నూరు స్వామి**

**అనంతపురం క్రైమ్, ఫిబ్రవరి 10, (రిపబ్లిక్ న్యూస్):**
రెండు రోజులు క్రితం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒకరు అక్కడికక్కడే మృతి చెందారు. మరొకరు తీవ్ర గాయాలపాలై ప్రైవేట్ కుమార్ ఆసుపత్రిలో చికిత్స చికిత్స పొందుతున్నారు. ఈ విషయాన్ని అంతటినీ సోషల్ మీడియాలో పెట్టడం వలన వాటిని చూసి చలించి పోయి కొందరు దాతలు ముందుకొచ్చి బాధితునికి ఆర్థిక సహాయం అందజేశారు. బాధితుని ఫోన్ పే కు ఉదారంగా ఒక లక్ష 17 వేల రూపాయలను పంపించారు. అందులో భాగంగా
వెంకటాంపల్లి గ్రామ యూత్ రూ. 32 వేల రూపాయలను క్యాష్ రూపంలో అందజేశారు. బాధితుని కుటుంబం
ఫోన్ పే ద్వారా మొత్తాన్ని చెల్లించిన వారికి, క్యాష్ రూపంలో అందజేసిన వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. సుమన్ టీవీలో ఒక జర్నలిస్టుగా ఉండి, రోడ్డు ప్రమాదం జరిగిన విషయాన్ని తన సెల్ ఫోన్ స్టేటస్ గా పెట్టుకున్న వాటిని చూసినవారు మేమున్నామంటూ.. ముందుకొచ్చి అక్షరాల రూ.1 లక్ష 17 వేల రూపాయలను
సాటి మనిషి ఆపదలో ఉన్న వాటిని గమనించి , పెద్ద



మొత్తం ఆ బాధిత కుటుంబానికి అందజేశారు. రోడ్డు ప్రమాదం జరిగిన వాటిని స్టేటస్ గా పెడితే... ఊహించని విధంగా బాధితునికి అండగా నిలిచిన ప్రతి ఒక్కరికి సుమన్ టీవీ రిపోర్టర్ వన్నూరు స్వామి పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేశారు. పార్టీలకు అతీతంగా అందరూ కలిసికట్టుగా ముందుకు వచ్చి సహాయం చేసి... బాధితునికి అండదండగా నిలిచిన ప్రతి ఒక్కరికి ప్రత్యేక హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు. నీలాంటి మిత్రులు ప్రతి ఒక్కరికి ఉన్న ఉండాలన్నదే ఆశయం. మీలాంటివారు సమాజానికి ఎంతో అవసరం.
ప్రత్యేకంగా సుమన్ టీవీ రిపోర్టర్ వన్నూరు స్వామికి "రిపబ్లిక్" దిన పత్రిక ద్వారా ప్రత్యేక కృతజ్ఞతలు.

# ఉపాధి హామీ పథకంలో అవినీతి జలగలు..

**ఉపాధి పనుల పై "నిజ నిర్ధారణ" కమిటీని వేయాలి..**

**పీలేరు నియోజకవర్గ సమాచార హక్కు చట్టం అధ్యక్షులు మద్దిరాళ్ళ మల్లికార్జున..**

**ఏపీ బ్యూరో ఇంచార్జ్, ఫిబ్రవరి 10 - (రిపబ్లిక్ న్యూస్ ) -**
మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో భాగంగా 18, 19 వ విడతలలో జరిగిన పనులు అన్ని యంత్రాలతోనూ మరియు ఇతర పథకాలలోనూ జరిగిన పనులకే పేర్లు మార్చి "నగిషీ"లు చేసి ప్రజా ప్రభుత్వ ధనాన్ని దుర్వినియోగం చేశారని మద్దిరాళ్ళ మల్లికార్జున ఆరోపించారు. ఉన్నతాధికారులు పర్యవేక్షణలు కొరవడి నందున క్షేత్రస్థాయి సిబ్బంది ఆడిందే ఆట పాడిందే పాట అనే రీతిలో ఉపాధి నియమ నిబంధనలను పక్కదోవ పట్టించి ఉపాధి ఆశయాలను తుంగలో తొక్కి అక్రమార్జనే ముఖ్య ఉద్దేశంగా అవినీతి, అక్రమాలు హెచ్చు మీరిపోయాయని ఆయన మీడియా దృష్టికి తీసుకొచ్చారు. అందినకాడికి, అందినంత దోచుకున్నారని మీడియా సాక్షిగా ఆరోపించారు. అవినీతి, అక్రమాలకు అడ్డుకట్ట వేయాల్సిన అధికారులే విచ్చలవిడిగా యంత్రాల సహాయంతో ఉపాధి పనులు జరుగుతున్నా, వాటిని ప్రోత్సహించే విధంగా చోద్యం చూస్తున్నారన్నారు. ఉపాధి హామీ పనులు యంత్రాల సహాయంతో చేస్తున్న దృశ్యాలతో వివిధ దినపత్రికలలో పుంతలు పుంతలుగా కథనాలు ప్రచూరించిన అధికార గణంలో ఏమాత్రం చలనం లేకుండా స్పందన కరువైందన్నారు. 18, 19వ సామాజిక తనిఖీ బృందాలు పూర్తిగా అక్రమార్కులకే కొమ్ము కాశాయనడంలో ఏలాంటి సందేహం లేదన్నారు. 18,



19వ విడతలలో జరిగిన పనులకు నిర్వహించిన "సోషల్ ఆడిట్ "లు క్షేత్ర స్థాయిలో ఉన్న యదార్థ విషయాలను దాచిపెట్టి, తప్పుడు సంగతులతో, తప్పుడు రికార్డులతో ఉపాధి అవినీతి సిబ్బందిని కాపాడుటమే ధ్యేయంగా తనిఖీలు జరిగాయన్నారు. సామాజిక తనిఖీలు "కొండను తవ్వి ఎలుకను పట్టినట్లు" అనే చందంగా ఆనవాయితీగా తయారైందన్నారు. ఉపాధి పనులపై సమాచార హక్కు చట్టం - 2005 ప్రకారం సమాచారం అడిగితే సంబంధిత అధికారులు సమాచారం ఇవ్వకుండా, డొంక తిరుగుడుతో ఏవేవో కుంటి సాకులు చెబుతూ కాలయాపన చేస్తూ అడిగిన సమాచారం ఇస్తే అందులో జరిగిన అవినీతి, అక్రమాలు బయటపడతాయని అడిగిన సమాచారం ఇవ్వకుండా దరఖాస్తుదారులను తప్పుదోవ పట్టించడం సబబు కాదన్నారు." ప్రజా సమస్యల పరిష్కార వేదిక "లో ఉపాధి పనులలో జరిగిన అక్రమాలు పై సాక్షాదారాలతో సహా సమర్పించి, అనేక ఫిర్యాదులు చేసినను ఫలితం లేదన్నారు. 18, 19వ విడతల ఉపాధి పనులకు సంబంధించి "ఇంటర్నల్ ఆడిట్"ను వేసి "నిజనిర్ధారణ కమిటీ"లో జిల్లా స్థాయి, వీలైతే కేంద్రస్థాయి అధికారులను భాగస్వామ్యంలను చేసి, రికార్డులను, పనులను పరిశీలించు సందర్భంలో వీడియోలను, ఫోటోలను తీసి పారదర్శకంగా క్షేత్ర స్థాయిలో తనిఖీలు నిర్వహించి, ఉపాధిలో జరిగిన అవినీతిని వెలుగు తీసే విధంగా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని, ప్రజా ప్రభుత్వ ధనం దుర్వినియోగం కాకుండా ఆర్.ఆర్ యాక్ట్ ద్వారా రికవరీ చేసి, అవినీతి, అక్రమాలకు పాల్పడిన ఉపాధి సిబ్బందిపై శాఖ పరంగాను, చట్ట పరంగాను కఠిన చర్యలు తీసుకొని, శాశ్వతంగా ఉద్యోగ పదవుల నుండి తొలగించాలని మద్దిరాళ్ళ మల్లికార్జున కూటమి ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు..

# నేటినుంచి ఆర్ఆర్‌బి పరీక్షలు

**విజయవాడ,ఫిబ్రవరి 10 - (రిపబ్లిక్ న్యూస్ ) -**
దేశ వ్యాప్తంగా ఉన్న రైల్వే రీజియన్లలో ఆర్ఆర్‌బీ సెక్షన్ కంట్రోలర్ పరీక్ష బుధవారం నుచి ప్రారంభంకానుంది. ఇందుకు సంబంధించి మాక్ టెస్టులను రైల్వే రిక్రూట్‌మెంట్ బోర్డు తాజాగా అందుబాటులోకి తీసుకువచ్చింది. ఈ పరీక్షకు దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు డైరెక్ట్ లింక్ ద్వారా ఉచిత మాక్ టెస్ట్‌లు రాయవచ్చు. అభ్యర్థులు ఆన్‌లైన్ ద్వారా ఎలాంటి పాస్‌వర్డ్ లేకుండా ఈ ఉచిత మాక్ టెస్టును ఉపయోగించుకోవచ్చు. 11, 12 తేదీల్లో ఆన్‌లైన్ విధానంలో ఆర్ఆర్‌బీ సెక్షన్ కంట్రోలర్ పరీక్షలు జరగనున్నాయి. ఈ మేరకు అడ్మిట్ కార్డులను సైతం ఇప్పటికే బోర్డు వెబ్‌సైట్‌లో పొందుపరిచింది.
కాగా భారత ప్రభుత్వ రైల్వే మంత్రిత్వ శాఖ, రైల్వే రిక్రూట్‌మెంట్ బోర్డు దేశ వ్యాప్తంగా గల అన్ని రైల్వే జోన్లలో మొత్తం 368 పోస్టులతో సెక్షన్ కంట్రోలర్ పోస్టుల భర్తీకి ఈ నియామక ప్రక్రియ చేపట్టింది. డిగ్రీతో ఈ నియామకాలను భర్తీ చేయనుంది. రామన్ యూనివర్సిటీ ఎంట్రన్స్ టెస్ట్ (సీయూఈటీ యూజీ 2026) పరీక్షకు సంబంధించి దరఖాస్తుల సవరణకు ఫిబ్రవరి 11 వరకు అవకాశం ఇచ్చింది. దరఖాస్తుల్లో తప్పుల సవరణకు రేపటితో గడువు ముగియనుంది. ఇక సీయూఈటీ యూజీ ప్రవేశ పరీక్ష మే 11 నుంచి 31 మధ్య ఆన్‌లైన్ విధానంలో దేశ వ్యాప్తంగా పలు పరీక్ష కేంద్రాల్లో జరగనుంది. ఈ పరీక్ష ద్వారా కేంద్రీయ విశ్వవిద్యాలయాలు, ఇతర విద్యాసంస్థల్లో 2026-27 విద్యాసంవత్సరానికి పలు యూజీ కోర్సుల్లో ప్రవేశాలు కల్పిస్తారు. మొత్తం 13 భాషల్లో 37 స్జబెక్టులకు ఈ పరీక్ష జరనుంది.

# మరో ఇద్దరు చిన్నారులకు పవన్ అండ

**వారి బాధ్యతలను తీసుకుంటున్నట్లు ప్రకటన**



**అమరావతి,ఫిబ్రవరి 10 - (రిపబ్లిక్ న్యూస్ ) -** ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం, జనసేన అధినేత పవన్ కల్యాణ్.. మరో ఇద్దరు అనాథ చిన్నారులకు ఆసరగా నిలిచారు.. పిఠాపురం నియోజకవర్గం ప్రజలందరినీ తన సొంత కుటుంబ సభ్యులుగా చూసుకుంటున్న పవన్ కల్యాణ్.. ఎవరికి ఎలాంటి ఇబ్బంది వచ్చినా.. అది చిన్నదయినా.. పెద్దదయినా.. తక్షణం స్పందించి సమస్య పరిష్కారానికి కృషి చేస్తున్నారు. ఇప్పటికే నియోజకవర్గవ్యాప్తంగా 42 మంది అనాథ చిన్నారులకు తన జీతం మొత్తాన్ని ఆర్థిక సాయం రూపంలో అందిస్తున్న ఆయన.. తాజాగా మరో ఇద్దరు చిన్నారుల బాధ్యతను స్వీకరించారు. పిఠాపురం మండలం మాధవపురం గ్రామానికి చెందిన ఇద్దరు చిన్నారులు రెండేళ్ల క్రితం తండ్రిని, ఇటీవల తల్లిని కోల్పోయారు.
ఉండటానికి ఇల్లు కూడా లేక ఇబ్బందిపడుతున్న వారి దుస్థితిని పవన్ కల్యాణ్‌కు వివరిస్తూ సామాజిక మాధ్యమాల ద్వారా ఓ వీడియో సందేశం పంపారు. ఆ చిన్నారుల వేదన పవన్ కల్యాణ్‌ని కదిలించింది. ఆ చిన్నారులకు ప్రతి నెలా రూ. 5 వేల చొప్పున.. ఇద్దరికీ రూ. 10 వేలు అందించాలని తన కార్యాలయ అధికారులని ఆదేశించారు. ఏ ఆధారం లేని చిన్నారులకు తక్షణం ఇల్లు కట్టించి ఇచ్చే ఏర్పాటు చేయాలని సూచించారు. ఇద్దరు చిన్నారులను వచ్చే విద్యా సంవత్సరం నుంచి ప్రభుత్వ రెసిడెన్షియల్ స్కూల్, కాలేజీల్లో చేర్పించే ఏర్పాటు చేయాలని తెలిపారు. ఆ బాధ్యతను కాకినాడ జిల్లా కలెక్టర్ కు డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్.. అప్పగించారు.

# శైవాలయాల్లో పెరుగుతున్న రద్దీ

**శివరాత్రి సందర్భంగా ప్రత్యేక ఏర్పాట్లు -మంత్రులు , అధికారులకు సిఎం చంద్రబాబు ఆదేశాలు**

**అమరావతి,ఫిబ్రవరి 10 - (రిపబ్లిక్ న్యూస్ ) -**
శ్రీశైలం సహా వివిధ శివాలయాల్లో శివరాత్రి భక్తుల రద్దీ, వసతులపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మంగళవారం సమీక్ష నిర్వహించారు. శివారాత్రి బ్రహ్మోత్సవాల సందర్భంగా శ్రీశైలం మల్లికార్జున స్వామి దేవస్థానంలో భక్తుల రద్దీ, సౌకర్యాలపై మంత్రులు, ప్రధాన కార్యదర్శి, డీజీపీలతో పాటు ఇతర అధికారులతో ఢిల్లీ నుంచి సీఎం సమీక్షించారు. శివరాత్రి నాటికి ఆలయంలో భక్తుల రద్దీ మరింత పెరిగే అవకాశమున్న నేపథ్యంలో పటిష్ఠ చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి ఆదేశాలు జారీచేశారు. రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి, హోం మంత్రి అనిత.. ప్రత్యేక శ్రద్ధతో ఏర్పాట్లు, వసతులపై అధికారులతో పర్యవేక్షించాలని సీఎం సూచించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలన్నారు. అలాగే, దూరప్రాంతాల నుంచి వచ్చే భక్తులకు త్వరితగతిన దర్శనం పూర్తయ్యేలా.. సరైన వసతి లభించేలా కార్యచరణ అమలు చేయాలని ఆదేశించారు. దీక్షలు, మాలధారణలతో ఎంతో కష్టపడి ఆలయానికి



చేరుకునే భక్తులకు ఇబ్బంది కలిగేలా, అగౌరవ పరిచేలా ఎవరూ వ్యవహరించకూడదని స్పష్టం చేశారు. ÷రిళిజు రోజుకూ దేవాలయాల్లో పెరుగుతున్న భక్తుల రద్దీకి అనుగుణంగా ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని చంద్రబాబు సూచించారు. శివరాత్రి పర్వదినం వంటి సందర్భాల్లో అన్ని విభాగాలు పూర్తి సమన్వయంతో పనిచేసేలా ఇప్పటి నుంచే పర్యవేక్షించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానందక్‌కు ముఖ్యమంత్రి ఆదేశాలు జారీ చేశారు.

# వాన్‌పిక్ ప్రాజెక్ట్‌కు సుప్రీంలో ఎదురుదెబ్బ

**న్యూఢిల్లీ,ఫిబ్రవరి 10 - (రిపబ్లిక్ న్యూస్ ) -**
వాన్‌పిక్ ప్రాజెక్ట్‌కు సుప్రీంకోర్టులో ఎదురుదెబ్బ తగిలింది. సీబీఐ నమోదు చేసిన కేసును కొట్టివేయాలన్న పిటిషన్‌ను అత్యున్నత న్యాయస్థానం డిస్మిస్ చేసింది. కేంద్ర దర్యాప్తు సంస్థ నమోదు చేసిన అభియోగాలను సీబీఐ ప్రత్యేక కోర్టు పరిగణనలోకి తీసుకుందని.. దానికి గల కారణాలు చెప్పలేదంటూ వాన్‌పిక్ యాజమాన్యం తెలంగాణ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేసింది. ఆ పిటిషన్‌ను ఉన్నత న్యాయస్థానం కొట్టివేయడంతో వాన్‌పిక్ సుప్రీంకోర్టును ఆశ్రయించింది. దీనిపై జస్టిస్ సుందరేశ్ నేతృత్వంలోని ధర్మాసనం స్పందిస్తూ.. హైకోర్టు ఉత్తర్వుల్లో జోక్యం చేసుకోలేమని స్పష్టం చేసింది. దీనిపై విచారణకు నిరాకరిస్తూ పిటిషన్‌ను డిస్మిస్ చేసింది.

# బ్లాక్ మార్కెట్ లో మండుతున్న సిగరెట్



**పబ్లిక్ క్రైమ్ స్పెషల్ ఫోకస్, ఫిబ్రవరి 09, అనంతపురం**

**అనంతలో కొనసాగుతున్న సిగరెట్ల దందా**

**హోల్సేల్ వ్యాపారస్తులకు అమ్మి సొమ్ము చేసుకుంటూ**

**ఉఫ్.. మని ఊదినందుకు.. కోట్ల లాభాలు**

**మత్తు వదలని అమ్మకపు పన్ను శాఖ అధికారులు**

**మామూళ్ల వసూళ్లలో మునిగిన అధికారులు**

బ్లాక్ మార్కెట్ లో సిగరెట్ల రేట్లు మండుతున్నాయి. నగరంలో సిగరెట్ల దందా కొనసాగుతోంది. లోకల్ సిగరెట్ డిస్ట్రిబ్యూటర్స్ స్టాక్ ని ఇవ్వకుండా హోల్సేల్ వ్యాపారస్తులను రిటైల్ వ్యాపారస్తులను ఇబ్బందులకు గురిచేస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. స్మోకర్ల ను ఆసరాగా చేసుకుని డిస్ట్రిబ్యూటర్స్ కోట్ల రూపాయల దందా కొనసాగిస్తున్నారు. అమ్మకపు పన్ను శాఖ అధికారులు నిద్రమత్తు వదలకుండా ఉన్నారు. మామూళ్ల మత్తులోనే మునిగి తేలుతున్నారు. అధికారుల నిర్లక్ష్యం, డిస్ట్రిబ్యూటర్ వ్యాపారస్తులకు కోట్లలో లాభాలను వెచ్చిస్తున్నాయి. హోల్ సేల్ వ్యాపారస్తులకు బ్లాక్ మార్కెట్ ధరలకు అమ్మి లక్షల రూపాయలను సొమ్ము చేసుకుంటున్నారు. అడిగే వారే అనంతలో కరువయ్యారు. సిగరెట్ బ్లాక్ ధరలలో అధికంగా విక్రయించి ధనార్చన ధ్యేయంగా తన వ్యాపారాన్ని మూడు పువ్వులు ఆరుకాయలుగా నగరంలో "టీ కేఫ్"లలో విచ్చలవిడిగా అమ్మి సొమ్ము చేసుకొని లక్షల రూపాయలను వెనకేసుకుంటున్నారు. అమ్మకపు అధికారులు, ఐటీసీ శాఖ అధికారులు మామూళ్ల మత్తులోనే మునిగి తేలుతున్నారు.

### అధిక ధరలకు అనంతలో టీ కేఫ్ లే సాక్ష్యం

స్థానిక సిగరెట్ డిస్ట్రిబ్యూటర్ల మాయజాలం, ఐటీసీ కంపెనీకి చెందిన సిగరెట్ల ధరలు బడ్జెట్ కంటే ముందే ధరలు అమాంతం పెరిగిపోయాయి ఒక్కో సిగరెట్ స్టిక్ మీద ఐదు నుంచి ఆరు రూపాయలు పెంచి ఒక్కో ప్యాకెట్ మీద 60 రూపాయలు చొప్పున ధరలను స్థానిక డిస్ట్రిబ్యూటర్లు కొండనెక్కించారు

అయితే సాధారణంగా బడ్జెట్ సమయంలో సిగరెట్ల మీద సుంకం పెంచడం అనేది జరుగుతుంది. దీన్ని ఆసరాగా చేసుకున్న లోకల్ సిగరెట్ డిస్ట్రిబ్యూటర్స్ రెండు నెలల ముందే స్టాక్ ని ఇవ్వకుండా హోల్సేల్ వ్యాపారస్తులను రిటైల్ వ్యాపారస్తులను ఇబ్బందులకు గురి చేస్తున్నారు. కంపెనీ నుంచి స్టాక్ వచ్చినప్పటికీ స్టాక్ రావట్లేదని, స్టాక్ మొత్తం బ్లాక్ చేసి ధరలను పెంచి తమకు అనుకూలమైన హోల్సేల్ వ్యాపారస్తులకు విక్రయిస్తున్నారు. హోల్సేల్ వ్యాపారస్తులు సైతం వాళ్లు చెప్పిన ధరలకే విక్రయాలు జరుపుతున్నారు.

### అనుకూలమైన వ్యాపారస్తులకు అమ్మి లాభాలు

అనంతపురం పాతూరులో హోల్సేల్ వ్యాపారస్తులను పలకరించగా వారు చాలా సంవత్సరాల నుంచి వ్యాపారం చేస్తున్నాం. డిస్ట్రిబ్యూటర్లు స్టాక్ ఎంత తక్కువ వచ్చినప్పటికీ మాకు ఎంతో కొంచెం స్టాక్ ఇచ్చేవారు మేము కూడా క్రయవిక్రయాలు మామూలు ధరలకు అమ్మేవాళ్లం కానీ రెండు సంవత్సరాల క్రితం పాత డిస్ట్రిబ్యూటర్ని కంపెనీ వాళ్ళు తొలగించి కొత్త వాళ్లకి డిస్ట్రిబ్యూషన్ ఇచ్చారు. ఇప్పుడు కొత్తగా వచ్చిన డిస్ట్రిబ్యూటర్ మొత్తం స్టాక్ ని తన దగ్గరే ఉంచుకొని తనకు అనుకూలమైన వ్యాపారస్తులకు మాత్రం స్టాక్ ని ఇచ్చి తను చెప్పిన రేటుకి అమ్మమని లాభాలు గడిస్తున్నాడు. పాతూరులో 70 నుంచి 80 మంది హోల్సేల్ వ్యాపారస్తులు ఉండగా వారిలో ఐదారు మందికి మాత్రమే స్టాక్ ని సరఫరా చేసి అధిక ధరలకు విక్రయించి లాభాలు గడిస్తున్నాడు.

### టీ ఇంకా కాఫీ కేఫ్ లలో సిగరెట్ ధరలు మిన్నంటాయి

ఒక్కో పెద్దగోల్డ్ సిగరెట్టు ధర : కంపెనీ నిర్ణయించిన ధర ప్రకారం స్మోకర్ కు 17 రూపాయలకు విక్రయించాలి అలాంటిది 22 నుంచి 25 వరకు అధిక ధరలకు విక్రయిస్తున్నారు. చిన్న గోల్డ్ సిగరెట్ ధర : కంపెనీ నిర్ణయించిన ధర ప్రకారం స్మోకర్ కు 10 రూపాయలకు విక్రయించాలి అలాంటిది 14 నుంచి 15 రూపాయల అధిక ధరలకు విక్రయిస్తున్నారు. అమెరికన్ క్లబ్ సిగరెట్ ధర : కంపెనీ నిర్ణయించిన ప్రకారం స్మోకర్ కు 13 రూపాయలకు మాత్రమే విక్రయించాలి అలాంటిది 18 రూపాయలు అధిక ధరలకు విక్రయిస్తున్నారు.

### టి కేఫ్ నడిపేవారు చెప్తున్నది ఏంటంటే

రెండు నెలల ముందు వరకు కంపెనీల ధరలకే విక్రయం జరిపామని ఈ బడ్జెట్లో 40% సుంకం పెరుగుతుందని తెలిసినప్పటి నుంచి డిస్ట్రిబ్యూటర్ స్టాక్ సప్లై చేయడం లేదని మేము కూడా బ్లాక్ మార్కెట్లో తెచ్చుకొని ఎక్కువ ధరలకు విక్రయంచాల్సిన పరిస్థితి ఏర్పడింది అంటున్నారు ఇది వరకు కంపెనీ సేల్స్ మెన్లను పెట్టి ఖచ్చితమైన ధరలకు వికరించేవారు. కంపెనీ రిటైల్ వ్యాపారస్తులకు ఇవ్వాల్సిన ధరలు పెద్ద గోల్డ్ రూ. 156.5, చిన్న గోల్డ్ రూ. 91, అమెరికన్ క్లబ్ రూ. 118.8, వీల్స్ రూ. 82, స్లీక్ రూ. 205. ఇప్పుడు బ్లాక్ మార్కెట్లో అమ్ముతున్నటువంటి ధరలు పెద్ద గోల్డ్ రూ. 180,
చిన్న గోల్డ్ రూ. 110, అమెరికన్ క్లబ్ రూ. 140, స్లీక్. రూ. 230, విల్స్ రూ. 110, మేము బ్లాక్ మార్కెట్లో తెచ్చుకొని ఒక రూపాయి నుంచి రెండు రూపాయలు లాభం పెట్టుకొని అమ్ముతున్నామని ఈ మొత్తం లాభం డిస్ట్రిబ్యూటర్లే తీసుకుంటున్నారని రిటైల్ వ్యాపారస్తులు వాపోతున్నారు.

### నెలకి రూ3కోట్లు దోచుకుంటున్న స్థానిక డిస్ట్రిబ్యూటర్లు.

దీన్నిబట్టి ఒక సిగరెట్ ప్యాకెట్ మీద రూ. 30 నుంచి రూ. 50 లు అధిక ధర విక్రయిస్తున్నారు. దీన్నిబట్టి ఇక్కడ జరిగే వ్యాపారానికి అంటే ప్రతి రూ. 200లకి రూ. 30 లు అదనంగా వసూలు చేస్తున్నారు. ఒక్కో కింగ్ సిగరెట్ బాక్స్ మీద రూ. 15వేల అదనంగా విక్రయిస్తున్నారు అన్ని రకాల సిగరెట్ బాక్సులు ఒక రోజుకి 50 నుంచి 70 బాక్సులు అమ్ముతారని దీన్నిబట్టి ఒక రోజుకి రూ. 10 లక్షల రూపాయలు చొప్పున నెలకి రూ3కోట్లు దోచుకుంటున్న స్థానిక డిస్ట్రిబ్యూటర్లు.

### "ఏమీ తెలియనట్టు వ్యవహరిస్తున్న జిల్లా అమ్మకపు పన్ను (సేల్స్ టాక్స్ )శాఖ అధికారులు "

రెండు నెలల నుంచి అనంతపురంలో ఇంత దందా జరుగుతున్న కూడా అక్రమార్గంగా సంపాదిస్తున్నప్పటికి చూసి చూడు నట్లు వ్యవహరిస్తున్న జిల్లా అమ్మకపు పన్ను శాఖ అధికారులు. ఇప్పటికైనా మేల్కొని ఈ సిగరెట్ డిస్ట్రిబ్యూటర్ల మాయాజాలాన్ని ఆపి కంపెనీ నిర్ణయించిన ధరలకు విక్రయాలు జరపాలని కోరుతున్న హోల్సేల్, రిటైల్ వ్యాపారస్తులు. అటు ఐటీసీ కంపెనీ అధికారులు కూడా అన్నీ తెలిసినప్పటికీ చోద్యం చూస్తున్నారు. జిల్లాలో ఐటిసి కంపెనీ అధికారులు కూడా స్థానిక డిస్ట్రిబ్యూటర్లతో కుమ్మక్కై చోద్యం చూస్తున్నారు.

# మంత్రి ఎన్.ఎం.డి.ఫరూక్ చొరవతో యాళ్లూరు గ్రామంలో మైనారిటీ షాదీఖానా నిర్మాణ పనులకు ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్

**షాదీఖానా నిర్మాణానికి కృషి చేసినందుకు ఎన్.ఎం.డి ఫిరోజ్, ఎన్.ఎం.డి ఫయాజ్ కు ఘనంగా సన్మానించిన యాళ్ళూరు గ్రామ మైనారిటీ సోదరులు**

**నంద్యాల, ఫిబ్రవరి 10, (రిపబ్లిక్ న్యూస్):**
నంద్యాల నియోజకవర్గం గోస్పాడు మండలం యాళ్లూరు గ్రామంలో ముస్లిం మైనారిటీ సోదరుల కోసం షాదీఖానా నిర్మాణ పనులకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేస్తూ ఉత్తర్వులు జారీ చేయడంతో యాళ్లూరు గ్రామంలోనీ మైనారిటీ సోదరుల ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా టీడీపీ నాయకులకు ఘనంగా సన్మాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా పాల్గొన్న తెలుగుదేశం పార్టీ నంద్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్.ఎం.డి ఫిరోజ్ మాట్లాడుతూ గత ఎన్నికల ప్రచార సమయంలో యాళ్లూరు గ్రామంలోని మైనారిటీ సోదరులు తమ గ్రామంలో షాదీఖానా నిర్మించాలని కోరారని, టీడీపీ అధికారంలోకి రాగానే తప్పకుండా షాదీఖానా నిర్మిస్తామని ఆ సమయంలో




హామీ ఇచ్చామని తెలిపారు. ఇప్పుడు ఆ హామీని నిజం చేస్తూ మంత్రి ఎన్.ఎం.డి ఫరూక్ కృషి ఫలితంగా షాదీ ఖాన నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇస్తూ ఉత్తర్వులు జారీ చేయడం ఆనందకరమని విషయమన్నారు. గతంలో యాళ్లూరు గ్రామంలో మౌలిక వసతుల కల్పనతో పాటు పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని, అలాగే గోస్పాడు మండలంపై ప్రత్యేక శ్రద్ధ చూపిస్తూ అన్ని విధాలా అభివృద్ధి చేస్తున్నామని పేర్కొన్నారు. గత పాలకులు గోస్పాడు మండల ప్రజల ఓట్లు దండుకున్నారే తప్ప వారి కోసం ఎలాంటి అభివృద్ధి పనులు చేయలేదని విమర్శించారు. ఎన్.ఎం.డి ఫరూక్ నాయకత్వంలో
నంద్యాల నియోజకవర్గంలో మస్జీదులు, షాదీఖానాలు, ఈద్ఘాల మరమ్మతులకు నిధులు కేటాయిస్తున్నామని తెలిపారు. అలాగే నంద్యాల పట్టణంలో ఉర్దూ జూనియర్ కాలేజీ నిర్మాణం, పోస్ట్ మెట్రిక్ హాస్టల్స్, కుబ్రా షాదీఖానా పునర్నిర్మాణం వంటి అనేక పనులను ఇప్పటికే ప్రారంభించామని, త్వరలోనే వాటిని పూర్తి చేసి తీరుతామని స్పష్టం చేశారు. నంద్యాల పట్టణంలో పద్మావతి నగర్లో రెండు వరుసల రోడ్డు నిర్మాణం పూర్తయ్యిందని, అలాగే సంజీవ నగర్ నుంచి ఆత్మకూరు బస్ స్టాండ్ వరకు రోడ్డు నిర్మాణం కొనసాగుతోందని తెలిపారు. నంద్యాల రూపురేఖలు మారేలా అభివృద్ధి కార్యక్రమాలు వేగంగా సాగుతున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ మనియర్ ఖలీల్, గోస్పాడు టీడీపీ కన్వీనర్ తులసిశ్వార రెడ్డి, యాళ్లూరు టీడీపీ నాయకులు వెంకట రెడ్డి, మైనారిటీ నాయకులు బషీర్, రఫీ టీడీపీ నాయకులు అజ్మీర్, జైలన్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రంజాన్ మాసంలో ముస్లిం ఉద్యోగులకు గంట ముందస్తు అనుమతి.

**రంజాన్ రోజుల్లో ప్రార్థనల కోసం వెసులుబాటు**

**ఫిబ్రవరి 18 నుంచి మార్చి 19 వ తేదీ వరకు అనుమతి**

**సీఎంకు కృతజ్ఞతలు తెలిపిన మైనారిటీ మంత్రి ఫరూక్**



**అమరావతి ఫిబ్రవరి 10 (రిపబ్లిక్ న్యూస్):**
రంజాన్ పవిత్ర మాసంలో వివిధ ప్రభుత్వ కార్యాలయాలు/పాఠశాలలలో పనిచేసే ముస్లిం ఉద్యోగులందరూ సాయంత్రం పనివేళల ముగింపు కంటే ఒక గంట సమయం ముందుగానే ప్రార్థనల నిమిత్తం బయటకు వెళ్లేందుకు అనుమతులు మంజూరు చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసినట్లు రాష్ట్ర న్యాయ మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ మంగళవారం అమరావతిలో విడుదల చేసిన ఒక ప్రకటనలో తెలిపారు. ఉపాధ్యాయులు, కాంట్రాక్ట్, అవుట్ సోర్సింగ్ సిబ్బంది, స్వర్ణ గ్రామ, స్వర్ణ వార్డు సచివాలయాలతో పాటు అన్ని ప్రభుత్వ శాఖల్లో విధులు నిర్వహించే ముస్లిం ఉద్యోగులందరికీ ఇది వర్తిస్తుందని పేర్కొన్నారు. ఈ మేరకు సంబంధిత అన్ని ప్రభుత్వ శాఖల విభాగ అధిపతులకు, జిల్లాల కలెక్టర్లకు ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వులకు అనుగుణంగా మార్గదర్శకాలు అమలు చేయాలని ప్రభుత్వం ఆదేశించినట్లు తెలిపారు. అత్యవసర పరిస్థితులలో తప్ప, రంజాన్ మాసంలో ఒక గంట ముందుగా ప్రభుత్వ శాఖల్లో పని చేసే ముస్లిం ఉద్యోగులు మతపరమైన ఆచారాలు నిర్వహించుకోవడానికి బయటకు వెళ్లేందుకు అనుమతించే నిర్ణయం పట్ల ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకు కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు మంత్రి ఫరూక్ పేర్కొన్నారు.

# ప్రతి ముస్లిం సోదరుడు అల్లాహ్ ఆజ్ఞలను పాటిస్తూ, ఇస్లామిక్ జీవనశైలిని అనుసరించాలి

**-జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్.ఎం.డి.ఫిరోజ్**




**నంద్యాల, ఫిబ్రవరి 10, (రిపబ్లిక్ న్యూస్):** పట్టణంలోని 4వ వార్డు పాన్పట్టి మస్జీద్ ఏ అరఫాత్ అహలే హదీస్ జమాత్ ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించిన ఖుసూసి ఇస్తేమా బహిరంగ సభకు ముఖ్య అతిథిగా తెలుగుదేశం పార్టీ నంద్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్.ఎం.డి.ఫిరోజ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ నంద్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్.ఎం.డి. ఫిరోజ్ మాట్లాడుతూ రాబోయే రంజాన్ మాసం అత్యంత పవిత్రమైన మాసమని ఈ నెలలో ప్రతి ముస్లిం సోదరుడు అల్లాహ్ ఆజ్ఞలను పాటిస్తూ, ఇస్లామిక్ జీవనశైలిని అనుసరించి జీవితం కొనసాగిస్తారని తెలిపారు. అలాగే రంజాన్ మాసంలో ఉపవాసం, నమాజ్, ఖురాన్ పఠనం, దానం (జకాత్), మంచి ఆచరణ వంటి వాటి ప్రాముఖ్యతను తెలియజేస్తూ రంజాన్ మాసం మన జీవితాన్ని శుద్ధి చేసుకునే, మంచి మార్గంలో నడిచే గొప్ప అవకాశమని వారు పేర్కొన్నారు.

# ఫిబ్రవరి 17న జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవం

## 119 సంవత్సరాల వయసు పిల్లలందరికీ ఆల్బెండజోల్ 400 మి.గ్రా. మాత్రలు తప్పనిసరి

**నంద్యాల, బ్యూరోఫిబ్రవరి 10 (రిపబ్లిక్ న్యూస్)**
పిల్లల్లో సాధారణంగా కనిపించే రక్తహీనత, పోషకాహార లోపం, ఆకలి మందగించడం, కడుపు నొప్పి, వికారం, నీరసం, ఆందోళన, బరువు తగ్గడం వంటి ఆరోగ్య సమస్యలకు కడుపులో నులిపురుగులు చేరడమే ప్రధాన కారణమని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ ఆర్. వెంకటరమణ తెలిపారు. మంగళవారం కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్లో ఫిబ్రవరి 17వ తేదీన నిర్వహించనున్న జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవం కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు జిల్లా కో-ఆర్డినేషన్ కమిటీ సమావేశం నిర్వహించారు.



ఈ సందర్భంగా జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ ఆర్. వెంకటరమణ, రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన మార్గదర్శకాల ప్రకారం ఫిబ్రవరి 17న నిర్వహించనున్న నులిపురుగుల నిర్మూలన దినోత్సవాన్ని సమన్వయంతో అమలు చేయాలని సంబంధిత జిల్లా, మండల స్థాయి అధికారులను ఆదేశించారు. రాష్ట్రీయ బాల స్వస్థా కార్యక్రమం (ఆర్ బి ఎస్ కే)లో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతి సంవత్సరం రెండు సార్లు, ప్రతి ఆరు నెలలకు ఒకసారి నిర్వహించే ఈ కార్యక్రమం ద్వారా 119 సంవత్సరాల వయసు గల పిల్లలు, విద్యార్థులకు ఆల్బెండజోల్ 400 మి.గ్రా. మాత్రలు మింగించబడతాయని తెలిపారు. ఈ ఏడాది ఫిబ్రవరి 17న జిల్లాలోని అన్ని ప్రభుత్వ, ఎయిడెడ్, ప్రయివేట్ పాఠశాలలు, జూనియర్ కళాశాలలు, పాలిటెక్నిక్, ఐటీఐ, నర్సింగ్, డిగ్రీ కళాశాలలలో మొదటి సంవత్సరం చదువుతున్న విద్యార్థులతో పాటు, చదువుకు దూరంగా ఉన్న 619 సంవత్సరాల వయసు పిల్లలకు కూడాఈమాత్రలుఅందజేయనున్నట్లు వెల్లడించారు. అలాగే గ్రామాల్లోని ప్రతి అంగన్వాడీ కేంద్రాలలో నమోదు అయిన 15 సంవత్సరాల చిన్నారులకు మధ్యాహ్న భోజనం చేసినఅరగంటతరువాతమాత్రలుమింగించనున్నట్లు తెలిపారు. జిల్లా ఆసుపత్రుల సమన్వయ అధికారి డాక్టర్ లలిత మాట్లాడుతూ, మాత్రలను చప్పరించి నమిలి మింగే విధంగా విద్యార్థులకు, తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాల్గొనే ఆరోగ్య సిబ్బంది, అంగన్వాడీ కార్యకర్తలు, ఉపాధ్యాయులకు తగిన సూచనలు అందించారు. జిల్లాలో మొత్తం 119 సంవత్సరాల వయసు గల 4,38,475 మంది లబ్ధిదారులను గుర్తించినట్లు జిల్లా రాష్ట్రీయ బాల స్వస్థ్య కార్యక్రమ అధికారి డాక్టర్ కాంతారావు తెలిపారు. ఫిబ్రవరి 17న పట్టణ, గ్రామీణ ప్రాంతాలలోని అన్ని విద్యా సంస్థలను స్థానిక ఆరోగ్య శాఖ సిబ్బంది, ఆశా కార్యకర్తలు సందర్శించి, ఉపాధ్యాయులు, అంగన్వాడీ సిబ్బందితో సమన్వయంతో మధ్యాహ్న భోజనం అనంతరం మాత్రలు మింగించడంతో పాటు, నులిపురుగుల నిర్మూలన ప్రాముఖ్యత, మాత్రల ఉపయోగాలు, చేతుల పరిశుభ్రతపై అవగాహన కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ శారదా, జిల్లా ఆసుపత్రుల సమన్వయ అధికారి డాక్టర్ లలిత, జిల్లా ప్రోగ్రాం అధికారి డాక్టర్ కాంతారావు నాయక్, జిల్లా మాస్ మీడియా అధికారి పామన్న, జిల్లా విద్యాశాఖాధికారి జనార్దన్ రెడ్డి, ఐసీడీఎస్ నోడల్ అధికారి ఉమామహేశ్వరీ, జిల్లా ఇంటర్మీడియట్ ,వృత్తి విద్యాధికారి శంకర నాయక్, జిల్లా గిరిజన సంక్షేమ అధికారి ఉసేనయ్య, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ గురప్ప, డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ వెంకటరమణ, వీరన్నతో పాటు ఇతర శాఖల జిల్లా, మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

printed and published by B.Nagendra on behalf of m/s bojja publications # 14-73, Nelliveedhi, Nandyal District, Nadyal printed at Shop No:26, Sri Nidhi Tiffen Centere Opp, Srinivasa Complex, Nandyal (Dist) AP. pin-code - 518501. EDITOR: BOJJANAGENDRA, RNI No: RNI No:/2023/87888 Phone No: +91 99488 14188, Email id: prajarepublic144@gmail.com